తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

94949 23460



ఎడిటర్ : గడ్డం నాగరాజు

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్

శనివారం

23 నవంబర్ 2024

సంపుటి : 02

సంచిక : 160

పేజీలు : 12

వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna


## ప్రజాపాలనలో మలుపుతిరిగిన

# యువత భవిత



- తెలంగాణ జాబ్ క్యాలెండర్ ఎంతో గ్రేట్
- ఉద్యోగాల భర్తీలో కొత్త రికార్డు నమోదు
- నిరుద్యోగుల జీవితాల్లో సరికొత్త మార్పు
- ప్రకటన విడుదల చేసిన సీఎం రేవంత్ కార్యాలయం

**తరంగాలు హైదరాబాద్,**

కాంగ్రెస్ ప్రజా పాలనపై తెలంగాణ సీఎంవో నోట్ విడుదల చేసింది. ఉద్యోగాల భర్తీలో కొత్త రికార్డు నమోదు చేసిందని పేర్కొంది. ప్రజా పాలనలో తెలంగాణ యువత భవిత మలుపు తిరిగిందని, తొలి ఏడాదిలోనే ప్రజా ప్రభుత్వం యువతకు ఇచ్చిన మాట ప్రకారం ఉద్యోగ నియామకాల మేళా నిర్వహించిందని తెలిపింది. ఉద్యోగాల భర్తీలో కొత్త రికార్డు నమోదు చేసిందని పేర్కొంది. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా మొదటి ఏడాదిలోనే 53 వేలకుపైగా

-మిగతా 3 లో



## అనర్హతపై స్పీకర్‌దే తుది నిర్ణయం

- తగిన సమయంలో నిర్ణయం తీసుకునే అధికారం
- ఐదేళ్ల అసెంబ్లీ కాలం దృష్టిలో పెట్టుకోవాలని సూచన
- నాలుగు వారాల గడువు పెడుతూ ఇచ్చిన తీర్పు కొట్టివేత
- అనర్హత పిటిషన్‌పై హైకోర్టు సిజె ధర్మాసనం సంచలన తీర్పు

**తరంగాలు హైదరాబాద్,**

ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టు స్పష్టమైన తీర్పునిచ్చింది. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌లపై షెడ్యూలు ఖరారు చేయాలంటూ సింగిల్ జడ్జి ఇచ్చిన ఉత్తర్వులను సీజే ధర్మాసనం కొట్టేసింది.

-మిగతా 3 లో



## భారతీయ సంస్కృతీ సంప్రదాయాలు గొప్పవి

- వాటిని మరింతగా పటిష్టం చేసుకోవాలి
- లోక్‌మంథన్ కార్యక్రమంలో రాష్ట్రపతి పిలుపు
- రెండురోజుల పర్యటన ముగించుకుని ఢిల్లీకి ప్రయాణం

**తరంగాలు హైదరాబాద్,**

భారతీయ సంస్కృతి, ఆచారాలను నిరంతరం పటిష్ఠం చేయాల్సి ఉందని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము అన్నారు. హైదరాబాద్‌లోని శిల్పారామంలో లోక్‌మంథన్ ప్రధాన కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం ఆమె మాట్లాడారు. దేశ ప్రజల్లో సాంస్కృతిక, స్వాభిమాన్ భావన నెలకొల్పాల్సి ఉందని చెప్పారు. రాష్ట్రాలను బలోపేతం చేసే దిశగా

-మిగతా 3 లో




## డిసెంబర్ 15,16 తేదీల్లో గ్రూప్ 2 పరీక్షలు

ఈ మేరకు పరీక్షల టైం టేబుల్ టీజీపీఎస్సీ విడుదల

**తరంగాలు హైదరాబాద్,**

తెలంగాణ గ్రూప్ 2 పరీక్షల షెడ్యూల్ విడుదలైంది. తెలంగాణలో 783 గ్రూప్ 2 పరీక్షల నిర్వహణ కోసం ఇప్పటికే నోటిఫికేషన్ విడుదలైంది. డిసెంబర్ 9వ తేదీ నుంచి హాల్ టిక్కెట్‌లో కమిషన్ వెబ్‌సైట్‌లో

-మిగతా 3 లో

## కాంగ్రెస్ పార్టీది గల్లీలో ఒక నీతి!

# ఢిల్లీలో మరో నీతి?



- అదానీతో రేవంత్ రెడ్డి దందాను రాహుల్ సమర్థిస్తున్నారా?
- తెలంగాణలో చేసుకున్న ఒప్పందాలకు మద్దతిస్తున్నారా?
- దానికి దేశవ్యాప్తంగా ఒక్కటే విధానం ఉండాలి కదా?
- రూ.100 కోట్లు అదానీ నుంచి విరాళం తీసుకుంది
- రాహుల్ ను సూటిగా ప్రశ్నించిన కేటీఆర్

**తరంగాలు హైదరాబాద్,**

తెలంగాణలో అదానీతో రేవంత్ రెడ్డి దందాను రాహుల్ గాంధీ సమర్థిస్తున్నారా? అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూటిగా ప్రశ్నించారు. ప్రతి రోజు అదానీని విమర్శించే రాహుల్ గాంధీ తెలంగాణలో కాంగ్రెస్

-మిగతా 3 లో



## చెరువుల ఆక్రమణలపై హైడ్రా దృష్టి

అధికారులతో కీలక సమావేశంలో నిర్వహించిన రంగనాథ్

**హైదరాబాద్,**

ఇకపై చెరువులు అన్యాక్రాంతం కాకుండా హైడ్రా చీఫ్ రంగనాథ్ కీలక నిర్ణయాలు తీసుకున్నారు. హైడ్రా ఈ ఏడాది జూలైలో ఏర్పడిందని.. అర్బన్ డిజాస్టర్స్, ఎంక్రోచ్‌ల కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిందని హైడ్రా కమిషనర్ రంగనాథ్ తెలిపారు.

-మిగతా 3 లో

# రేవంత్ రెడ్డి తలకాయ లేని ముఖ్యమంత్రి



- అబద్దాలు చెప్పడం ముఖ్యమంత్రికి అలవాటైనది
- గ్యారెంటీలు అమలు చేయనందుకు ముక్కు నేలకు రాయి
- తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్, రేవంత్ క్షమాపణ చెప్పాలి
- మళ్లీ కేసీఆర్ ప్రభుత్వమే రావాలంటున్న రైతులు
- రైతులందరూ కళ్ళల్లో నీళ్లు పెట్టుకుని బాధపడుతున్నారు
- మార్పు మార్పు అని ఊదరగొట్టింది కాంగ్రెస్ పార్టీ
- ఏం మార్పు వచ్చింది? .. అన్ని పథకాలు బంద్
- మాజీ మంత్రి హరీశ్‌రావు సంచలన వ్యాఖ్యలు

**తరంగాలు హైదరాబాద్,**

హైదరాబాద్‌కు మూడు దిక్కుల సముద్రం ఉందని చెప్పిన తలకాయ లేని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. నోటికి ఏది వస్తే అది మాట్లాడడం.. అబద్దాలు చెప్పడం ముఖ్యమంత్రికి అలవాటు అయిపోయిందని మండిపడ్డారు. ఖమ్మం జిల్లా

-మిగతా 3 లో



## కేబినెట్ విస్తరణకు ప్రభుత్వం కసరత్తు

- మహారాష్ట్ర ఎన్నికల ఫలితాల అనంతరం విస్తరణ!!
- మైనారిటీలకు ప్రాధాన్యత ఇవ్వనున్న అధిష్టానం
- యువతకు అధిక అవకాశాలు కల్పించాలని కసరత్తు
- కొందరి శాఖలలలో మార్పు కూడా ఉండే అవకాశం

**తరంగాలు హైదరాబాద్,**

ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న కేబినెట్ విస్తరణకు కౌంట్ డౌన్ స్టార్ట్ అయింది. ప్రభుత్వం ఏర్పడి ఏడాది కావస్తుండటంతో దానికంటే ముందే ముహూర్తం ఫిక్స్ కానుంది. ఆ తర్వాతా అసెంబ్లీ సమావేశాలు డిసెంబర్ 9 నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ సమావేశాల్లో రైతు,

-మిగతా 3 లో



## ఢిల్లీలో కొనసాగుతున్న వాయు కాలుష్యం

వర్క్ ఫ్రమ్ హోమ్‌లో ఉద్యోగులు

**న్యూఢిల్లీ,**

దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం తీవ్ర స్థాయిలో కొనసాగుతోంది. శుక్రవారం ఉదయం ఢిల్లీలో కనిష్ట ఉష్ణోగ్రతలు 11.3 డిగ్రీల సెల్సియస్‌గా నమోదయ్యాయి. దీంతో రాజధాని ప్రాంతాన్ని దట్టమైన పొగమంచు కమ్మేసింది. ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 373తో చాలా పేలవమైన కేటగిరీలో నమోదైంది. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి డేటా ప్రకారం..

-మిగతా 3 లో

# తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాట్లను పరిశీలించిన సీఎం



హైదరాబాద్:,తరంగాలు

ఏర్పాటు కోసం జరుగుతున్న పనులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిశీలించారు. డిసెంబర్ 9న విగ్రహాన్ని ఆవిష్కరించాలని నిర్ణయించిన నేపథ్యంలో పనుల పురోగతిని పరిశీలించారు. అక్కడ పని చేస్తున్న వారిని పలకరిస్తూ వారి బాగోగులను అడిగి తెలుసుకున్నారు.

# చత్తీస్‌ఘడ్‌లో ఎన్‌కౌంటర్

## పది మంది నక్సల్స్ హతం



సుక్మా,,తరంగాలు

చత్తీస్‌ఘడ్ లోని సుక్మాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో పది మంది నక్సల్స్ హతం అయ్యారు. బెజ్జి పోలీసు స్టేషన్ పరిధిలో ఉన్న అటవీ ప్రాంతంలో ఎదురుకాల్పులు జరిగినట్లు బస్తర్ రేంజ్ ఐజీ పీ సుందర్‌రాజ్ తెలిపారు. అయితే నక్సలైట్లను మట్టుపెట్టిన తర్వాత డిస్ట్రిక్ రిజర్వ్ గార్డులు సంబరాలు చేసుకున్నారు. నక్సల్స్‌ను హతమార్చిన ఆనందంలో చిందేశారు. గన్నులు పట్టుకుని .. గుంపులుగా డ్యాన్స్ చేశారు. గిరిజన తెగల స్టయిల్‌లో నృత్యం చేశారు. కొరాజ్‌గూడ, దంతేస్పురం, నాగారం, బందార్పదార్ గ్రామాల్లోని అటవీ ప్రాంతాల్లో కొంటా, కిస్టారం ఏరియా కమిటీ నక్సల్స్ సంచరిస్తున్నట్లు సమాచారం రావడంతో.. ఉదయం ప్రత్యేక దళాలు ఆపరేషన్ చేపట్టాయి. ఆ ప్రాంతం నుంచి 10 మంది నక్సలైట్ల మృతదేహాలను రికవరీ చేసినట్లు ఐజీ సుందర్‌రాజ్ తెలిపారు. నక్సల్స్ నుంచి ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. ఇన్సాస్ రైఫిళు ,, ఏకే-47, ఎస్ఎల్ఆర్ గన్లను కూడా సీజ్ చేశారు.జిల్లా రిజర్వ్ గార్డులతో పాటు సీఆర్పీఎఫ్ దళాలు కూడా కూంబింగ్ ఆపరేషన్‌లో పాల్గొన్నాయి

# 26న ఓయూలో జాబ్‌మేళా




హైదరాబాద్, ,తరంగాలు

ఉస్మానియా యూనివర్సిటీ లోని ఎంప్లాయిమెంట్ బ్యూరో ఆధ్వర్యంలో అపోలో ఫార్మసీ ఆధ్వర్యంలో ఈ నెల 26 న ఉదయం 11 గంటలకు జాబ్ మేళా నిర్వహించనున్నది. ఉస్మానియా యూనివర్సిటీ, ఆర్ట్స్ కాలేజీ ఎదురుగా ఉన్న ఎంప్లాయిమెంట్ బ్యూరో కార్యాలయంలో ఈ జాబ్ మేళా నిర్వహించనున్నారు..

# తిరుమలలో కల్తీ నెయ్యి వ్యవహారం సిట్ బృందం దర్యాప్తు




తిరుపతి, ,తరంగాలు

తిరుమలలో కల్తీ నెయ్యి వ్యవహారంపై సిట్ బృందం దర్యాప్తు ప్రారంభించింది. తిరుపతి, తిరుమలలో పర్యటించనున్న ఈ బృందం పూర్తి స్థాయి విచారణ చేపట్టనుంది. సిట్ కోసం తిరుపతి భూదేవి కాంప్లెక్స్‌లో తాత్కాలిక కార్యాలయం ఏర్పాటు చేశారు. సిట్ అధికారులు నాలుగు బృందాలుగా ఏర్పడి విచారణ చేయనున్నారు. నెయ్యి సరఫరా చేసిన ఏఆర్ డెయిరీ ఫుడ్స్‌తో పాటు తిరుమలలో లడ్డూ పోటు, విక్రయ కేంద్రాలు, ముడిసరకు పరిశీలించనున్నారు. లడ్డూ తయారీలో పాల్గొనే శ్రీవైష్ణవులను ప్రశ్నించే అవకాశముందని సమాచారం. విచారణ అనంతరం సీబీఐ డైరెక్టర్‌కు సిట్ బృందం నివేదిక ఇవ్వనుంది.

# ఇక బిజెపికి నిద్రలేని రాత్రులు తప్పవు

-వయనాడ్ నుంచి ప్రియాంక గెలుపు ఖాయం
-అన్నా చెల్లెళ్లు ఇద్దరూ లోక్‌సభలో ఏకిపారేస్తారు
-కాంగ్రెస్ నేత సచిన్ పైలెట్ వ్యాఖ్యలు



న్యూఢిల్లీ,తరంగాలు

రాహుల్‌కు తోడు ప్రియాంక కూడా పార్లమెంట్‌లో అడుగు పెట్టబోతున్నారని, ఇక అధికార పార్టీకి వణుకు తప్పదని కాంగ్రెస్ పార్టీ నేత సచిన్ పైలెట్ అన్నారు. ఇద్దరు నేతలు అధికార పార్టీని ఏకి పారేస్తారని అన్నారు. కేరళలోని వయనాడ్ లోక్‌సభకు ఇటీవల ఉప ఎన్నికలు జరిగిన విషయం తెలిసిందే. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి బరిలో దిగిన ప్రియాంకాగాంధీ కచ్చితంగా విజయం సాధిస్తారని పార్టీ నేత సచిన్ పైలెట్ పేర్కొన్నారు. అంతేకాకుండా పార్లమెంటులో ప్రియాంక, రాహుల్ గాంధీ లు కలిస్తే భాజపాకు నిద్రలేని రాత్రులు వస్తాయన్నారు. ఓ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈమేరకు వ్యాఖ్యానించారు. 'వయనాడ్ నుంచి ప్రియాంక చరిత్రాత్మక విజయం సాధించాలని అందరం ఎదురుచూస్తున్నాం. ఆమె చాలా సంవత్సరాలుగా పార్టీలో పనిచేస్తున్నారు. ఒకానొక సమయంలో ఆమె రాహుల్‌గాంధీ, సోనియా గాంధీ, రాజీవ్‌గాంధీలకు మద్దతుగా విస్తృతమైన ప్రచారం చేశారు. కాబట్టి ఆమె దేశవ్యాప్తంగా అందరికీ తెలిసిన మహిళ. పార్టీ ప్రధాన కార్యదర్శిగా క్యాడర్‌ను చైతన్యపరచడంలో ఆమె తన సత్తా చూపారు. పార్లమెంట్‌లో కేరళలోని ప్రజల కోసం మాత్రమే కాకుండా దేశవ్యాప్తంగా ఉన్న మహిళలు, యువకుల కోసం ఆమె తన గళాన్ని విప్పుతారు. లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడిగా రాహుల్ గాంధీ ఉండటంతో ప్రభుత్వం మరింత జవాబుదారీతనంగా వ్యవహరించే పరిస్థితి నెలకొంది. ఈక్రమంలో పార్లమెంటులో రాహుల్, ప్రియాంకలు కలిస్తే భాజపా, ఎన్డీఏలకు నిద్ర లేని రాత్రులే మిగులుతాయి' అని ఆయన తెలిపారు. ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో వయనాడ్ నుంచి పోటీ చేసిన రాహుల్ గాంధీ విజయం సాధించిన విషయం తెలిసిందే. ఈక్రమంలోనే ఆయన రాజీనామా చేయడంతో ఉప ఎన్నికలు వచ్చాయి. ఈ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ తరఫున ప్రియాంక పోటీకి దిగారు. ఈనెల 13న వయనాడ్ లోక్‌సభ స్థానానికి ఉప ఎన్నికలు జరిగాయి. ఈనెల 23న ఫలితాలు వెల్లడి కానున్నాయి.

# రాబోయే పదేళ్లు భారత్‌దే..

-2040నాటికి చైనా, అమెరికాలను దాటేస్తుంది
-మాజీ యూరోపియన్ కమీషనర్ గుంథర్ హెచ్. ఓటింగర్



హైదరాబాద్,తరంగాలు

రాబోయే పదేళ్లు భారత్‌దే. అదే సమయంలో, 2040 సంవత్సరం ముగిసేలోపు భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుంది. చైనా, అమెరికా వంటి అగ్రరాజ్యాను వెనుక్కు నెట్టుతుంది. యువ జనాభా కారణంగా ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో భారతదేశం అగ్రగామిగా ఉండబోతోంది. భారతదేశం అతిపెద్ద ప్రత్యేకత దాని యువ జనాభా. ఎవరు, విద్యావంతులే కాకుండా, నైపుణ్యం కలిగిన నిపుణులు తయారవుతారు. ఈ విషయాలను టీవీ9 న్యూస్9 గ్లోబల్ సమ్మిట్‌లో ఎనర్జీ, డిజిటల్ ఎకానమీ, హెచ్‌ఆర్ మాజీ యూరోపియన్ కమీషనర్ గుంథర్ హెచ్. ఓటింగర్ ఈ విషయాలు చెప్పారు. డిజిటల్ ఎకానమీ: విజన్ ఫర్ ది నెక్స్ట్ డికేడ్ అనే అంశంపై ఆయన ప్రసంగించారు. గుంథర్ ఈ శిఖరాగ్ర సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన కీలక విషయాలను వెల్లడించారు. భారత్ %-% జర్మనీలతో యూరప్ మొత్తం ప్రయోజనం పొందుతుందని గుంథర్ హెచ్ ఓటింగర్ స్పష్టం చేశారు. శిఖరాగ్ర సమావేశంలో తన విజన్‌ని ప్రదర్శిస్తూ, భారతదేశం, జర్మనీ, యూరప్ చేతులు కలిపితే, ఈ మూడింటికి ఎంతో ప్రయోజనం చేకూరుతుందని అన్నారు. భారత్‌లోని మానవ వనరులు, జర్మనీ, యూరప్‌ల సంప్రదాయాలు కలిస్తే ఇరు ప్రాంతాలు ప్రగతి పథంలో ఎంతో ముందుకు వెళ్లగలవని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. భారత్, యూరప్‌ల మధ్య సాధారణ వాణిజ్య ఒప్పందం జరగాలని ఆయన అన్నారు. తద్వారా రెండు ప్రాంతాల మధ్య గరిష్ట వాణిజ్యం పెరుగుతుంది. అదే సమయంలో ఎగుమతి, దిగుమతి, వాణిజ్యం రెండు దేశాల మధ్య లేదా భారతదేశం మొత్తం ఐరోపా మధ్య పెరగాలని ఆయన అభిప్రాయపడ్డారు. వచ్చే 10 సంవత్సరాలలో భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద భాగస్వామి అవుతుందన్న నమ్మకం తనకు ఉందని గుంథర్ హెచ్. ఒట్టింగర్ అన్నారు. జనాభా, విద్యావిధానం కారణంగా 2040 నాటికి భారత్ ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించనుందన్నారు. ఆ తర్వాత చైనా, ఆ తర్వాత అమెరికా, ఆ తర్వాత యూరప్ దేశాలు కనిపిస్తాయి. భారత్ యువ దేశమని, జర్మనీ పాత దేశమని అన్నారు. అటువంటి పరిస్థితిలో, భారతదేశం సంభావ్యత దాని యువతరంలో ఉంది. తమ పిల్లలను జర్మనీకి పంపించాలని భారత ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఇక్కడి యూనివర్సిటీల్లో చదివి ఇక్కడి ఐటీ కంపెనీల్లో ఉద్యోగం చేయాలని కోరారు. జర్మనీకి భారత యువకులు కావాలని గుథర్ అభిప్రాయపడ్డారు.

# జియోకు టారిఫ్‌ల సెగ

- మరో 79 లక్షల మంది ఖాతాదారులు గుడ్‌బై
- ఎయిర్‌టెల్, వీఐలకూ తప్పని పోటు
- బీఎస్ఎన్ఎల్‌లో చేరిన 8.5 లక్షల మంది




హైదరాబాద్ : దిగ్గజ ప్రయివేటు టెల్కో రిలయన్స్ జియో టారిఫ్‌ల పెంపునకు ఖాతాదారులు రిటర్న్ గిఫ్ట్ ఇస్తున్నారు. అదే బాటలో భారతీ ఎయిర్‌టెల్, వొడాఫోన్ ఐడియా (వీఐ)లను లక్షలాది మంది వినియోగదారులు వీడారు. మరోవైపు ప్రభుత్వ రంగంలోని బీఎస్ఎన్ఎల్‌కు వలస కొనసాగుతోంది. వరుసగా మూడో మాసంలోనూ ప్రయివేటు టెల్కోలు తమ ఖాతాదారుల బేస్‌ను కోల్పోయాయి. ఆ సంస్థలకు సెప్టెంబర్‌లో దాదాపు కోటి మంది ఖాతాదారులు గుడ్‌బై చెప్పారు. ట్రాయ్ గణంకాల ప్రకారం.. గడిచిన సెప్టెంబర్‌లో రిలయన్స్ జియోను 79.69 లక్షల మొబైల్ ఖాతాదారులు వీడారు. భారతీ ఎయిర్‌టెల్‌ను 14.34 లక్షల మంది, విఐని 15.53 లక్షల మంది వద్దనుకున్నారు. మరోవైపు బిఎస్ఎన్ఎల్ మాత్రం కొత్తగా 8.49 లక్షల ఖాతాదారులను జోడించుకుంది. దీంతో బిఎస్ఎన్ఎల్ వినియోగదారుల సంఖ్య 9.18 కోట్లకు చేరింది. జియో ఖాతాదారుల సంఖ్య 46.37 కోట్లుగా, భారతీ ఎయిర్‌టెల్ 38.34 కోట్లు, విఐ 21.24 కోట్ల చొప్పున వినియోగదారులను కలిగి ఉన్నాయి. ఈ ఏడాది జులైలో రిలయన్స్ జియో తొలుత భారీగా టారిఫ్‌లను పెంచడం.. ఆ బాటలోనే భారతీ ఎయిర్‌టెల్, వొడాఫోన్ ఐడియాలు 27 శాతం వరకు టారీఫ్‌లను పెంచేశాయి. దీంతో వినియోగదారులపై ఆర్థిక భారం నెలకొంది. చౌక ధరల్లో ప్లాన్లను అందిస్తున్న బిఎస్ఎన్ఎల్‌కు వలసలు పెరుగుతున్నాయి. ఇంతక్రితం జులై, ఆగస్టు నెలల్లోనూ బీఎస్ఎన్ఎల్‌లో కొత్తగా 55 లక్షల మంది పైగా చేరారు. ఇదే సమయంలో ప్రయివేటు టెల్కోలు ఏకంగా 1.21 కోట్ల ఖాతాదారులను పోగొట్టుకున్నాయి. బీఎస్ఎన్ఎల్‌కు ప్రయివేటు టెల్కోల ఖాతాదారుల వలస మరింత కొనసాగవచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు.

# అమెరికాలో హైదరాబాద్ యువకుడి మృతి



హైదరాబాద్,

అగ్రరాజ్యం అమెరికాలో చదువులు, ఉద్యోగాల కోసం భారత్ నుంచి ఏటా వేల మంది వెళు‌తున్నారు. కొందరు అక్కడే స్థిరపడుతున్నారు. ఇటీవల అమెరికా విడుదల చేసిన జాబితా ప్రకారం ప్రస్తుతం అమెరికాలోని యూనివర్సిటీల్లో భారతీయ విద్యార్థులే అధికంగా ఉన్నారు. దీనిని బట్టి భారతీయులు ఏస్థాయిలో అగ్రరాజ్యం బాట పడుతున్నారో అర్థం చేసుకోవచ్చు. ఇక అమెరికా వెళ్లిన వారు అక్కడ వేర్వేరు కారణాలతో మరణిస్తున్నారు. కొందరు రోడ్డు ప్రమాదాల్లో మృతిచెందుతుండగా, కొందరు వాటర్ ఫాల్స్‌లో పడి మృతిచెందారు. కొందరు ఆత్మహత్య చేసుకున్నారు. తాజాగా మరో భారతీయుడు అమెరికాలో మృతిచెందాడు. గన్ మిస్‌ఫైర్ కావడంతో ఈ ఘటన జరిగింది.అమెరికాలోని జార్జియా రాష్ట్రంలోని అట్లాంటాలో తెలంగాణలోని ఉప్పల్‌కు చెందిన విద్యార్థి అరుణ్ రెడ్డి(23) ఉంటున్నాడు. నవంబర్ 13న అతని పుట్టిన రోజు. అదే రోజు అతను తన హంటింగ్ లైసెన్స్‌డ్ గన్ శుభ్రం చేస్తుండగా మిస్ ఫైర్ అయింది. ఈ ఘటనలో అరుణ్‌రెడ్డి అక్కడికక్కడే మృతిచెందాడు. ఈ వార్త తెలుసుకున్న తల్లిదండ్రులు కన్నీరుమున్నీరవుతున్నారు. ఒక్కగానొక్క కొడుకు తిరిగిరాడనే విషయాన్ని జీర్ణించుకోలేకపోతున్నారు. బీబీనగర్ పోచంపల్లి మండలం పెద్దరావులపల్లి గ్రామానికి చెందిన వ్యాపారి పాల్వాయి సుదర్శన్‌రెడ్డి దీప దంపతులు ఉప్పల్ బ్యాంక్ కాలనీలో నివాసం ఉంటున్నారు. వీరికి ఒక్కగానొక్క కొడుకు అరుణ్‌రెడ్డి(24) ఉన్నాడు. గతేడాది డిసెంబర్‌లో అమెరికాలోని జార్జియా స్టేట్ అట్లాంటా పట్టణంలోని కెనిస్వా యూనివర్సిటీలో ఎంఎస్ చదివేందుకు వెళ్లాడు. నవంబర్ 13న తన స్నేహితుల మధ్యనే పుట్టిన రోజు వేడుకలు జరుపుకున్నాడు.

# ప్రజాపాలనలో మలుపుతిరిగిన యువత భవిత

(మొదటి తరువాయి)

ఉద్యోగ నియామకాలు చేపట్టింది. గడిచిన పదేండ్లలో ఉద్యోగాల భర్తీ లేక విసిగి వేసారిన నిరుద్యోగుల జీవితాల్లో సరికొత్త మార్పు తెచ్చింది.అధికారంలోకి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యూపీఎస్సీ తరహాలో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రక్షాళన చేపట్టారు. అప్పటివరకు పెండింగ్ లో ఉన్న పరీక్షలు, ఫలితాలకు ఉన్న అడ్డంకులన్నింటినీ ప్రభుత్వం తొలిగించిందని తెలిపింది. పదేండ్లుగా ఉద్యోగాల భర్తీ లేనందున యువత నష్టపోకుండా టీజీపీఎస్సీ నియామకాలకు వయో పరిమితిని సడలించింది. గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో రద్దయినవి.. వాయిదా పడ్డవి.. పెండింగ్ లో పెట్టిన ఫలితాలన్నింటినీ విడుదల చేసింది. ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలను అందించింది. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో వార్షిక జాబ్ క్యాలెండర్ ను ప్రకటించింది. క్యాలెండర్ ప్రకారం ప్రభుత్వ ఉద్యోగ నియామకాలను నిరంతర పక్రియగా నిర్వహించే వినూత్న విధానాన్ని అమల్లోకి తెచ్చింది. బీఆర్ఎస్ హయాంలో పదేండ్లలో ఒకేసారి డీఎస్సీ వేసి 7857 టీచర్ పోస్టులు భర్తీ చేస్తే? కొత్త ప్రభుత్వం కేవలం పది నెలల వ్యవధిలోనే 11062 పోస్టులతో మెగా డీఎస్సీ 2024 నిర్వహించింది. జులైలో పరీక్షలు నిర్వహించి, రికార్డు వేగంతో సెప్టెంబర్ 30వ తేదీన ఫలితాలను వెల్లడించింది. ఎంపికైన అభ్యర్థులకు దసరా పండుగ సందర్భంగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నియామక పత్రాలు అందించారు. వీరిలో 10006 మంది ఉద్యోగాల్లో చేరారు. రెసిడెన్షియల్ సొసైటీల పరిధిలో టీజీటీ, పీజీటీ, జూనియర్ లెక్చరర్లు, డిగ్రీ కాలేజీ లెక్చరర్ పోస్టులన్నీ కలిపి.. కొత్త ప్రభుత్వం 8,304 మందికి నియామక పత్రాలను అందించింది. పేపర్ లీకేజీతో గందరగోళంగా మారిన గ్రూప్ 1 పరీక్షను కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రద్దు చేసింది. 563 పోస్టులతో కొత్త నోటిఫికేషన్ ఇచ్చింది. గ్రూప్ 1 ప్రిలిమ్స్, మెయిన్స్ పరీక్షలను విజయవంతంగా నిర్వహించింది. షెడ్యూలు ప్రకారం నవంబర్ లో గ్రూప్ 3 పరీక్షలు నిర్వహించింది. డిసెంబర్ 15, 16 తేదీల్లో గ్రూప్ 2 పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు చేసింది. టీజీపీఎస్సీ వివిధ నోటిఫికేషన్ల ద్వారా ఈ ఏడాదిలో 3,393 ఉద్యోగ నియామకాలు చేపట్టింది. ఇరిగేషన్ విభాగంలో 687 మంది ఏఈఈలకు, రవాణా శాఖ పరిధిలో 96 మంది ఏఎంవీఐలకు ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి స్వయంగా నియామక పత్రాలు అందించారు. గత ప్రభుత్వం పెండింగ్ లో పెట్టిన గ్రూప్ 4 తుది ఫలితాలను టీజీపీఎస్సీ వెల్లడించింది. మొత్తం 8143 మంది ఎంపికైన అభ్యర్థులకు ప్రజా ప్రభుత్వం తొలి విజయోత్సవాల సందర్భంగా నియామక పత్రాలు అందించనుంది.? పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డు ద్వారా కానిస్టేబుల్ పోస్టుల నియామకాలకు ఉన్న అడ్డంకులన్నింటినీ ప్రభుత్వం అధిగమించింది. ఎంపికైన 16067 మందికి ఉద్యోగ నియామక పత్రాలు అందించింది.

# భారతీయ సంస్కృతీ సంప్రదాయాలు గొప్పవి

(మొదటి తరువాయి)

లోక్ మంథన్ కార్యక్రమాలు చేపట్టినట్లు చెప్పారు. '2018లో రాంచీలో లోక్‌మంథన్ కార్యక్రమంలో పాల్గొన్నా. భారతీయ సంస్కృతి, సంప్రదాయాల పటిష్ఠానికి ఈ ప్రయత్నం గొప్పది. ఇందులో పాల్గొంటున్న ప్రతి ఒక్కరిని అభినందిస్తున్నా. భిన్నత్వంలో ఏకత్వం భారతీయ సంస్కృతిలో భాగం. ఇది ఇంద్రధనస్సులోని సౌందర్యాన్ని సూచిస్తుంది' అని ద్రౌపదీ ముర్ము అన్నారు. దేశ సంస్కృతి, సంప్రదాయాలను బలోపేతం చేసే గొప్ప కార్యక్రమం అని లోక్ మంథన్ అని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం గర్వంగా భావిస్తున్నానని తెలిపారు. భారతదేశ సంస్కృతి, ఆచార వ్యవహారాలు, మన పరంపర చాలా ఘనమైనవి అన్నారు. భిన్నత్వంలో ఏకత్వం గురించి మాట్లాడతాం.. పాటిస్తాం అన్నారు. ఇదే మన బలం, ఇదే మన స్థైర్యం అని తెలిపారు. ఇన్ని భిన్న సంస్కృతులు ఒకేచోట ఉండటం నిజంగా చాలా గొప్ప విషయం అన్నారు. ఇవన్నీ కలిసిన సుందరమైన ఇంద్రధనస్సు లాంటి దేశం మనదన్నారు. వనవాసి, నగరవాసి అని లోకమంథన్ కార్యక్రమంలో.. అహల్యాబాయ్ హోల్కర్, రాణి రుద్రమదేవి, ఝాన్సీ లక్ష్మీబాయి వంటి వీరాంగనల పై ప్రదర్శనలు నిర్వహిస్తున్నారని తెలిసి హర్షం వ్యక్తం చేశారు. వారి ప్రేరణ ఎప్పటికీ మనకు అవసరం అన్నారు. విదేశాల్లో భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను పాటిస్తుండటం అభినందనీయం అన్నారు. ఇండోనేషియా సహా వివిధ దేశాల ప్రతినిధులు ఈ వేదిక ద్వారా తమ సంస్కృతిని ప్రదర్శిస్తుండటాన్ని హృదయపూర్వకంగా అభినందిస్తున్నానని తెలిపారు. భారతదేశ ఆధ్యాత్మిక భావనలు, కళలు, సంగీతలు, విద్య, వైద్య విధానాలు ప్రపంచవ్యాప్తంగా గౌరవాన్ని పొందాయన్నారు. ప్రపంచానికి మనం జ్ఞాన దర్శనం చేశామన్నారు. ప్రపంచమంతా ప్రస్తుత సమయంలో మళ్లీ భారతదేశ జ్ఞానాన్ని పంచాల్సిన అవసరం ఏర్పడింది. విదేశీ శక్తులు శతాబ్దాలుగా మన మీద జులూం ప్రదర్శించాయి. మన సంస్కృతిని, భాషను, సంప్రదాయాలను, ఆచార వ్యవహారాలను విధ్వంసం చేశాయి. మనలో ఐకమత్యాన్ని దెబ్బతీసేలా వ్యవహరించారని తెలిపారు. మనలో బానిస మూలాలను చొప్పించారన్నారు. కానీ మన దేశ ప్రజలు సంస్కృతి, సంప్రదాయాలను పాటిస్తూ.. వీటిని నిరంతరం జీవింపజేశారన్నారు. ఇకపైనా వీటిని కొనసాగించాల్సిన అవసరం ఉందని తెలిపారు. భారతదేశం బానిసత్వ మూలాలను తొలగించుకునే ప్రయత్నం చేస్తోందన్నారు. రాజ్ పథ్ పేరు కర్తవ్యపథ్ మారిందన్నారు. దర్బార్ హాల్ పేరు.. గణతంత్ర మండప్ గా మార్చామన్నారు. ఇది బానిసత్వ ఆలోచనలను తొలగించే దిశగా జరుగుతున్న ప్రయత్నం అన్నారు. మన ఆలోచనలు కూడా మారాలని తెలిపారు. ఇటీవల.. ఓ హైకోర్టులో మహిళా జడ్జి విగ్రహాన్ని ప్రారంభించారన్నారు. కానీ ఆ విగ్రహం కళ్లకు నల్లని గంతల కట్టలేదని, ఇది మనం సాధిస్తున్న మార్పుకు సంకేతం అన్నారు. మన ఆలోచనలు కూడా మారాలని తెలిపారు. అప్పుడే అనుకున్న లక్ష్యాలను సాధించగలమన్నారు.

# కాంగ్రెస్ పార్టీది గల్లీలో ఒక నీతి! ఢిల్లీలో మరో నీతి?

(మొదటి తరువాయి)

ప్రభుత్వంతో చేసుకున్న ఒప్పందాలకు మద్దతిస్తున్నారా? చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. అదానీ వ్యవహారంపై కేటీఆర్ తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. పారిశ్రామికవేత్తలు ఎవరూ ఊరికే విరాళాలు ఇవ్వరని మహారాష్ట్ర ఎన్నికల సభల్లో రాహుల్ గాంధీ చెప్పారు. "నీకిది, నాకది" అని ఏదో పెద్దదే ఆశించి ఇస్తారని అన్నారు. మరీ ఇక్కడి కాంగ్రెస్ ప్రభుత్వం రూ.100 కోట్లు అదానీ నుంచి విరాళం తీసుకుంది. రాహుల్ గాంధీకి తెలిసి తీసుకున్నారా? లేక తెలియకుండా తీసుకున్నారా? కాంగ్రెస్ జాతీయ పార్టీ. దానికి దేశవ్యాప్తంగా ఒక్కటే విధానం ఉండాలి కదా? కానీ ఢిల్లీలో అదానీ మంచివాడు కాదు%ొ% గల్లీలో మాత్రం అదానీ మంచోడు. కాంగ్రెస్ పార్టీది గల్లీలో ఒక నీతి%ొ% ఢిల్లీలో మరో నీతి? బీజేపీది డబుల్ ఇంజిన్ అంటున్నారు. మరి కాంగ్రెస్‌ది డబుల్ స్టాండర్డ్స్? కాదా అని కేటీఆర్ ప్రశ్నించారు.అదానీ వ్యవహారంలో కాంగ్రెస్ వాళ్లు గుడ్ అదానీ, బ్యాడ్ అదానీ అనే విధానం పాటిస్తున్నారు. వాళ్ల పార్టీకి చందాలు ఇచ్చి ఆర్థికంగా సాయం చేస్తే గుడ్ అదానీ అంటారు. అది వేరే పార్టీలతో కలిసి వ్యాపారాలు చేస్తే బ్యాడ్ అదానీ అంటారు. తెలంగాణలో అదానీతో రేవంత్ రెడ్డి దందాను రాహుల్ గాంధీ సమర్థిస్తున్నారా? తెలంగాణ కన్నా తక్కువ తలసరి ఆదాయం ఉన్న కెన్యా ప్రభుత్వం ఆత్మగౌరవంతో వ్యవహరించింది. అదానీ మీద అమెరికాలో కోర్టు తీర్పు ఇవ్వగానే, అదానీతో వ్యాపార సంబంధాలను రద్దు చేస్తామని కెన్యా అధ్యక్షుడు ప్రకటించారు. రాహుల్ గాంధీ మాత్రం అదానీ దుర్మార్గుడు అంటారు. మరి కెన్యా ఒప్పందాలు రద్దు చేసుకుంటే మీరు ఎందుకు రద్దు చేయటం లేదు? అదానీ నుంచి రూ.12,400 కోట్ల వ్యాపార ఒప్పందాలు చేసుకున్నారని కేటీఆర్ గుర్తు చేశారు. రాహుల్ గాంధీ వెంటనే మీ ముఖ్యమంత్రికి ఫోన్ చేసి అదానీతో ఒప్పందాలు రద్దు చేయమని ఆదేశించాలి. ప్రధానితో అదానీ దోస్తీని విమర్శించే రాహుల్ గాంధీ రేవంత్ రెడ్డి అదానీతో దోస్తీ చేస్తే ఎందుకు ఊరుకుంటున్నారు? అదానీతో వ్యాపారం దేశానికి నష్టమని రాహుల్ గాంధీ అంటారు. మరి తెలంగాణకు ఏ విధంగా మేలు జరిగిందో చెప్పాలి. కాంగ్రెస్ హైకమాండ్‌ను కాదని తెలంగాణలో అదానీకి రెడ్ కార్పెట్ వేశారా? అలాగైతే కాంగ్రెస్ పరంగా అది చాలా నష్టం చేసే పని. వెంటనే రేవంత్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలి. ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల కూడా అదానీతో ఒప్పందాలను పునసమీక్షించాలని కోరారని కేటీఆర్ గుర్తు చేశారు.స్కిల్ యూనివర్సిటీకి విరాళం సరియైనదేనని రాహుల్ గాంధీ భావిస్తున్నారా? అదానీ అవినీతి పరుడని రాహుల్ గాంధీ అంటుంటారు. అలాంటి వ్యక్తితో వ్యాపారం ఎందుకు చేస్తున్నారు? ఇదంతా రాహుల్ గాంధీకి తెలిసే జరుగుతుందని భావిస్తున్నాం. రేవంత్ రెడ్డి గారిపై వెంటనే చర్యలు తీసుకోండి. స్కిల్ యూనివర్సిటీకి ఇచ్చిన వంద కోట్లు వెనక్కి ఇవ్వండి.

## రేవంత్ రెడ్డి తలకాయ లేని ముఖ్యమంత్రి

(మొదటి తరువాయి)

చింతకాని మండలం ప్రొద్దుటూరు గ్రామంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో హరీశ్‌రావు పాల్గొని ప్రసంగించారు. గ్యారెంటీలు అమలు చేయనందుకు ముక్కు నేలకు రాసి తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ, రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలి. కరోనా కష్టకాలంలో కూడా మంత్రుల ఎమ్మెల్యేల జీతాలు బందు పెట్టి రైతులకు రైతుబంధు ఇచ్చింది కేసీఆర్ ప్రభుత్వం. రూ. 15000 రైతుబంధు ఇస్తామని చెప్పి ఉన్న రూ. 10000 కూడా ఎగ్గొట్టిండు రేవంత్ రెడ్డి. ఇది ఏంటి అని ప్రశ్నిస్తే కేసులు పెట్టడం. ప్రతిపక్షాల గొంతు నొక్కడం వంటివి చేస్తున్నాడు. ఇగురం లేనోడు వ్యవసాయం చేస్తే వడ్లు వాగులో గడ్డి గాళ్ళలో కొట్టుకుపోయింది అంట. ఈ రేవంత్ రెడ్డి పాలన ఇట్లనే ఉన్నది. అందుకే నువ్వు ఎనుముల రేవంత్ రెడ్డి కాదు ఎగవేతల రేవంత్ రెడ్డి అని హరీశ్‌రావు విమర్శించారు. అదానీ గురించి ఢిల్లీ కాంగ్రెస్ ఒక మాట గల్లీ కాంగ్రెస్ ఒక్క మాట. రాహుల్ గాంధీ ఏమో అదానీని అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తున్నాడు. అదానీ నుండి రూ. 100 కోట్ల చెక్కు తీసుకున్న రేవంత్ రెడ్డిని ఏం చేయాలో రాహుల్ గాంధీ చెప్పాలి. అంతర్గత ఒప్పందాలతో కాంగ్రెస్ పార్టీ డ్రామాలు చేస్తున్నది. కేసీఆర్ ఉన్నప్పుడు అదానీ అనేవాడు తెలంగాణకు రాగలిగాడా? ఒక రూపాయి అయినా తెలంగాణలో పెట్టుబడి పెట్టగలిగాడా? అవినీతి ఆరోపణలతో అమెరికాలో అదానీని అరెస్టు చేయాలని చూస్తున్నారు. అలాంటి అదానీతో లోపాయికారీ ఒప్పందం చేసుకుంది రేవంత్ రెడ్డి అని హరీశ్‌రావు పేర్కొన్నారు. ఖమ్మం మార్కెట్ యార్డులో వెళ్ళినప్పుడు రైతులందరూ కళ్ళల్లో నీళ్లు పెట్టుకుని బాధపడుతున్నారని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తెలిపారు.

## కేబినెట్ విస్తరణకు ప్రభుత్వం కసరత్తు

(మొదటి తరువాయి)

కుల గణన సర్వే, మరియు ఆర్ ఓ ఆర్ చట్టంపై చర్చ జరగనుంది. ప్రభుత్వం ఇప్పటికే అనేక కీలక అంశాలను ఈ సమావేశాల్లో ముందుకు తీసుకురావడానికి సిద్ధమవుతోంది.డిసెంబర్ 7తో రేవంత్ రెడ్డి ప్రభుత్వం తన పదవీకాలంలో ఏడాది పూర్తి చేయనుంది. ఈ సందర్భంగా మంత్రివర్గ విస్తరణకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. మహారాష్ట్ర ఎన్నికల ఫలితాల అనంతరం ఈ ప్రక్రియ వేగం పుంజుకోనుందని తెలుస్తోంది. నిజామాబాద్, ఆదిలాబాద్, హైదరాబాద్, రంగారెడ్డి వంటి జిల్లాలకు ప్రస్తుతం కేబినెట్‌లో ప్రాతినిధ్యం లేకపోవడం, విస్తరణను మరింత కీలకంగా మారుస్తోంది.ఈ మంత్రివర్గ విస్తరణలో మైనారిటీలకు ప్రాధాన్యత ఇవ్వాలని, యువతకు అధిక అవకాశాలు కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ముఖ్యంగా ముదిరాజ్ సామాజిక వర్గానికి ఒక బెర్త్ కచ్చితంగా ఇస్తామని సీఎం హామీ ఇచ్చారు. విస్తరణలో తోడుగా కొన్ని శాఖల మార్పు కూడా ఉండే అవకాశం ఉంది. మొత్తం 6 మంత్రివర్గ స్థానాల కోసం 10 మంది ఎమ్మెల్యేలు పోటీ పడుతున్నారు. అదిలాబాద్ నుంచి ప్రేమ్ సాగర్ రావు, గడ్డం వివేక్, గడ్డం వినోద్‌బీ నిజామాబాద్ నుంచి సుదర్శన్ రెడ్డి, మదన్ మోహన్ రావుబీ మహబూబ్ నగర్ మక్తల్ నుండి వాకిటి శ్రీహరి పేర్లు పరిశీలనలో ఉన్నాయి. ఎస్టీ కోటాలో బాలునాయక్, నల్గొండ జిల్లాలో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి బలమైన ఆశావహులుగా ఉన్నారు.ఇదిలా ఉంటే రాష్ట్రంలో త్వరలోనే పంచాయతీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో.. ఆసరా పెన్షన్, రైతు భరోసా వంటి పథకాల అమలుకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఈ పథకాలు ప్రజల్లో ప్రభుత్వం పై నమ్మకాన్ని పెంచేందుకు దోహదపడతాయని భావిస్తోంది.

# అనర్హతపై స్పీకర్‌దే తుది నిర్ణయం

(మొదటి తరువాయి)

తగిన సమయంలో నిర్ణయం తీసుకోవాలని స్పీకర్‌కు సూచించింది. నిర్ణయం తీసుకునే అధికారం స్పీకర్‌దేనని కూడా స్పష్టం చేసింది. 10వ షెడ్యూల్ ప్రకారం అనర్హత పిటిషన్లపై నిర్ణయం తీసుకోవాలంది. పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం, ఐదేళ్ల అసెంబ్లీ గడువును దృష్టిలో ఉంచుకొని స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని సూచించింది. భారాస తరఫున ఎమ్మెల్యేలుగా గెలిచిన కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావు, దానం నాగేందర్ కాంగ్రెస్‌లో చేరడంతో వారిపై అనర్హత వేటు వేయాలంటూ భారాస ఎమ్మెల్యేలు పాడి కౌశిక్‌రెడ్డి, కె.పి.వివేకానంద్‌లు పిటిషన్లు దాఖలు చేశారు. వీటితోపాటు దానం నాగేందర్‌పై అనర్హత వేటు వేయాలంటూ భాజపా శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి మరో పిటిషన్ దాఖలు చేశారు. అనర్హత పిటిషన్‌లను స్పీకర్ స్వీకరించకపోవడంతో వారు హైకోర్టును ఆశ్రయించారు. సెప్టెంబరు 9న దీన్ని విచారించిన సింగిల్ జడ్జి.. 4 వారాల్లో అనర్హత పిటిషన్‌లపై షెడ్యూలు ఖరారు చేయాలని తీర్పు వెలువరించారు. సింగిల్ జడ్జి తీర్పును సవాలు చేస్తూ హైకోర్టులో అసెంబ్లీ కార్యదర్శి వి. నరసింహాచార్యులు దాఖలు చేసిన అప్పీళ్లపై ఇటీవల వాదనలు ముగియగా తీర్పును వాయిదా వేసింది. తాజాగా స్పీకర్ తీసుకోవాలంటూ శుక్రవారం ఉన్నత న్యాయస్థానం తీర్పును వెలువరించింది. దీంతో జంపింగ్ జంపాగ్‌లకు తెలంగాణ హైకోర్టులో ఊరట లభించింది. పారటీ మారిన ఎమ్మెల్యేలపై స్పీకర్ చర్యలు తీసుకునేలా అదేశాలు ఇవ్వాలని కోరుతూ బీఆర్ఎస్ నేతలు పిటిషన్ వేశారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై 4 వారాల్లోగా టైం ఫ్రేమ్ ఫిక్స్ చేయాలని అసెంబ్లీ స్పీకర్ గడ్డం వినోద్ కుమార్‌కు సింగిల్ బెంచ్ ఆదేశించింది. సింగిల్ బెంచ్ ఆదేశాలను సవాలు చేస్తూ హైకోర్టు డివిజన్ బెంచ్‌లో అసెంబ్లీ కార్యదర్శి అప్పీల్ చేశారు. అసెంబ్లీ కార్యదర్శి రిట్ అప్పీల్‌పై హైకోర్టు తీర్పు ప్రకటించింది. స్పీకర్ తుది నిర్ణయం తీసుకోవాలని హైకోర్టు డివిజన్ బెంజ్ స్పష్టం చేసింది. స్పీకర్‌కు ఏలాంటి నిర్దుష్ట సమయం అంటూ లేదని హైకోర్టు తేల్చిచెప్పింది. తగిన స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని హైకోర్టు ఆదేశించింది. సింగిల్ బెంచ్ తీర్పును హైకోర్టు కొట్టేవేసింది. ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై 10వ షెడ్యూల్ ప్రకారం నిర్ణయం తీసుకోవాలని చెప్పింది. తగిన సమయంలో నిర్ణయం తీసుకోవాలని అసెంబ్లీ స్పీకర్‌కు సీజే ధర్మాసనం సూచించింది

# డిసెంబర్ 15,16 తేదీల్లో గ్రూప్ 2 పరీక్షలు

(మొదటి తరువాయి)

అందుబాటులో ఉంటాయి. డిసెంబర్ 15,16 తేదీల్లో పరీక్షల్ని నిర్వహిస్తారు.తెలంగాణ గ్రూప్–2 రాత పరీక్షల షెడ్యూల్ ఖరారైంది. డిసెంబర్ 9వ తేదీ నుంచి హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఈ మేరకు పరీక్షల టైం టేబుల్ టీజీపీఎస్సీ విడుదల చేసింది.తెలంగాణలో 783 గ్రూప్–2 పోస్టుల భర్తీకి డిసెంబరు 15, 16 తేదీల్లో రాత పరీక్షలు జరుగుతాయని తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రకటించింది. గ్రూప్ 2 హాల్ టికెట్లు డిసెంబరు 9 నుంచి వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటాయనికమిషన్ పేర్కొంది. తెలంగాణ గ్రూప్ 2 పరీక్షల టైంటేబుల్, సూచనలతో కూడిన వివరాలను వెబ్‌సైట్‌లో విడుదల చేశారు. ప్రతి పేపరులో 150 ప్రశ్నలుంటాయి. 150 మార్కులకు పరీక్ష జరుగుతుంది.

## ఢిల్లీలో కొనసాగుతున్న వాయు కాలుష్యం

(మొదటి తరువాయి)

నగరంలోని మొత్తం 38 మానిటరింగ్ స్టేషన్లలో తొమ్మిదింటిలో ఏక్యూఐ లెవల్స్ తీవ్రమైన కేటగిరీలో నమోదయ్యాయి. ఆనంద్ విహార్, బవానా, జహంగీర్‌పురి, ముండ్కా, నెహ్రూ నగర్, షాదీపూర్, సోనియా విహార్, వివేక్ విహార్, వజీర్‌పూర్‌లో గాలి నాణ్యత సూచీ చాలా అధ్వానంగా ఉంది. ఈ స్టేషన్లలో ఏక్యూఐ లెవల్స్ 400 కంటే ఎక్కువే నమోదైంది. తీవ్ర వాయుకాలుష్యంతో ప్రజలు ఆరోగ్య సమస్యలను నివేదిస్తున్నారు. ఉదయం 8:30 గంటలకు నగరంలో తేమ స్థాయిలు 97 శాతంగా ఉన్నాయి. రోజంతా మోస్తరు పొగమంచు కొనసాగుతుందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) అంచనా వేసింది. గరిష్ట ఉష్ణోగ్రతలు 27 డిగ్రీల సెల్సియస్‌గా నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొంది. ప్రస్తుతం ఎన్‌సీఆర్ పరిధిలో గాలి విషపూరితంగా మారిన నేపథ్యంలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నది. 50శాతం మంది ఉద్యోగులకు వర్క్‌ఫ్రం హోం విధానాన్ని అమలు చేస్తున్నది. ఢిల్లీ ప్రభుత్వంలోని 80 విభాగాలు, వివిధ ఏజెన్సీలతో పాటు ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్‌లో మొత్తం ఉద్యోగుల సంఖ్య దాదాపు 1.40 లక్షలుగా ఉన్నది. అలాగే, గురుగ్రామ్‌లోని ఐటీ కంపెనీలు సైతం ఉద్యోగులకు ఇంటి నుంచే పని చేసే అవకాశం కల్పిస్తున్నది.

## చెరువుల ఆక్రమణలపై హైడ్రా దృష్టి

(మొదటి తరువాయి)

శుక్రవారం బుద్ధ భవన్ హైడ్రా కార్యాలయంలో మధ్యాహ్నం 2 గంటలకు కమిషనర్ రంగనాథ్ కీలక సమావేశం నిర్వహించారు. రిటైర్డ్ ఈఎన్సీలు, ఇరిగేషన్ సీఈలు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సీనియర్ అధికారులతో సమీక్ష సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో కనుమరుగైన చెరువులపై సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడారు. చెరువులకు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లను అధికారులు నిర్ణయించారు. 'ఐఎండీ 1875లో ఏర్పడింది. హైడ్రా జీహెచ్ఎంసీలో భాగం కాదు. ఇది వరకు ఈవీడీఎం పేరుతో జీహెచ్ఎంసీలో భాగంగా ఉండేది.. అప్పుడు ఐఏఎస్‌లు, కమిషనర్లు ఉండేవారు. ఇప్పుడు సెపరేట్ వింగ్‌గా ఏర్పడింది. హైడ్రాకు మొదటి కమిషనర్‌గా ఉండటం సంతోషంగా ఉంది.దేశంలోనే మొదటి సారి హైడ్రా తీసుకొచ్చారు. కేవలం జీహెచ్ఎంసీలో మాత్రమే కాకుండా చుట్టుపక్కల ఉన్న మరో 27 మునిసిపాలిటీల పరిధిలో హైడ్రా పనిచేస్తుంది.. వాటర్ బాడీస్, గవర్నమెంట్ ల్యాండ్స్, పబ్లిక్ అసెట్స్, లేక్స్ ఆక్రమణలకు గురవుతున్నాయి.. వాటికోసం హైడ్రా పనిచేస్తుంది. హైదరాబాద్ అంటేనే గొలుసు కట్టు చెరువులు.. ఒక చెరువుకు మరో చెరువుకు కనెక్టివిటీ ఉండేది..ఇప్పుడు కనెక్టివిటీ లేదు. నాలాలు కూడా సరిగా లేవు. గట్టి వర్షం పడితే ముంపుకు గురవుతాయి..దివి సీమ ఉప్పెన వచ్చినప్పుడు 10వేల మంది చనిపోయారు. పేదరికం వల్ల చాలామంది ముందస్తు సమాచారం లేకపోవడం వల్ల ప్రాణాలు కోల్పోయారు. 'ఐఎండీ వల్ల ముందే ఊహించగలుగుతున్నారు.. డిజాస్టర్స్‌లో కూడా మార్పులు వస్తున్నాయి..దేశంలో అర్బనైజేషన్ పెరుగుతుంది.తెలంగాణలో అర్బనైజేషన్ పెరుగుతుంది. వెహికిల్ పాపులేషన్ 80 లక్షలుగా ఉంది. సిటీ ట్రాఫిక్ అడిషినల్ సీపీగా కూడా ఉన్నాను. 2, 3 సెంటిమీటర్ల వర్షం పడితే మూడు, నాలుగు గంటలు ట్రాఫిక్ జామ్ అవుతుంది.

## సంపాదకీయం

# అధిక సంతానం పరిష్కారమా?

మరింత మంది పిల్లలను కనమని దంపతులకు మన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తాజాగా మరోసారి పిలుపునిచ్చారు. గత ఆరు సంవత్సరాల క్రితం ఆయన ఇదే మాట మాట్లాడారు. అప్పుడు మాట్లాడింది 15వ ఆర్థిక సంఘం కేంద్ర నిధుల కేటాయింపుకు, జనాభాకు ముడిపెట్టినప్పుడు. ఇప్పుడు మాట్లాడుతుంది 2026లో జనాభా ఆధారంగా కేంద్ర నిధుల కేటాయింపుతో పాటు పార్లమెంట్ నియోజక వర్గాల పునర్విభజన గురించి కేంద్రం నిర్ణయిస్తున్నపుడు. చిన్న కుటుంబం చింతల్లేని కుటుంబమనేది పాత సామెత, పెద్ద కుటుంబం సంతోష కరమైన కుటుంబమనేది నేటి సామెత అని తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ వ్యగ్యంగా చెబుతూనే సంతానాన్ని పెంచమని తమిళ ప్రజలను కోరారు. జనాభా నియంత్రణలో అద్భుత విజయాలను సాధించిన దక్షిణాది రాష్ట్రాలకు జరిమానా విధిస్తారా అంటూ చాలామంది మేధావులు, ఆర్థికవేత్తలు ప్రశ్నిస్తున్నారు. కేంద్రం అలా చేస్తే జనాభా పెరగడం తప్ప మాకు వేరే దారి లేదని మరి కొందరు వాదిస్తున్నారు. ఈ వాదనల్లో రెండు అంశాలు ఉన్నాయని రిజర్వు బ్యాంకు మాజీ చైర్మన్ దువ్వూరి సుబ్బారావు విశ్లేషించారు. ఒకటి ఆర్థిక అంశాలు, రెండు రాజకీయాలు. రాజ్యాంగం ప్రకారం మన దేశం రాష్ట్రాల సమాఖ్య (ఫెడరల్) విధానం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేయాల్సిన బాధ్యతలను కేంద్ర జాబితా, రాష్ట్ర జాబితా, ఉమ్మడి జాబితాల్లో రాజ్యాంగం నిర్దేశించింది. ఈ బాధ్యతలను అమలు చేయడానికి నిధుల పంపిణీ గురించి కూడా అందులో పేర్కొన్నారు. కాంగ్రెసు రాజకీయ ఆధిపత్య కోణం నుండే రాష్ట్రాలను తమ ఆధీనంలో వుంచుకోవాలని చూస్తే, బిజెపి మాత్రం తన మాతృ సంస్థ ఆర్ఎస్ఎస్ సిద్ధాంతం ఆధారంగా, కార్పొరేట్ శక్తుల ఆర్థిక ప్రయోజనాల కోసం రాష్ట్రాలను బలహీనం చేస్తున్నది. వాజ్‌పేయి పాలనా కాలంలో అధ్యక్ష తరహా విధానాన్ని అమలు చేసేందుకు రాజ్యాంగాన్ని మార్చాలని ప్రయత్నించి భంగపడ్డారు. ఇదే విధానాన్ని మోడీ కొత్త రూపాల్లో అమలు చేస్తున్నారు. ఒకే పన్ను, ఒకే భాష, ఒకే మతం, ఒకే విధానం, ఒకే ఎన్నిక ఇలా ఒకేలన్నీ అర్ఎస్ఎస్ ఎజెండాలోని కేంద్రీకృత పాలనకు 'ఓకే' చెప్పడంలో భాగమే. ప్రణాళికా సంఘాన్ని రద్దు చేయడం, నీతి ఆయోగ్ పేరుతో కేంద్ర దయాదాక్షిణ్యాల మీద రాష్ట్రాలు ఆధారపడేటట్లు చేయడం, ప్రపంచ బ్యాంకు ద్వారా రాష్ట్రాలకు అప్పులు ఇప్పిస్తూ తమ గుప్పిట్లో పెట్టుకోవడం జరుగుతుంది. తాజాగా జనాభా లెక్కల ఆధారంగా కేంద్ర నిధుల పంపిణీ, పార్లమెంట్ స్థానాల పునర్విభజన ఎజెండాను తెర పైకి తెచ్చారు. ఇందు కోసం 2025లో జనాభా లెక్కలు సేకరిస్తారు. ఆ జనాభా ఆధారంగా 2026 నుండి కేంద్ర నిధులు, పార్లమెంట్ సీట్లు నిర్ణయిస్తారు. దీనివల్ల జనాభా తక్కువగా వున్న దక్షిణాది రాష్ట్రాలు తీవ్రంగా నష్టపోతాయి. ప్రస్తుత దేశ జనాభాలో సగం మంది 25 సంవత్సరాల వారే. దేశ జనాభా మధ్యస్త వయస్సు 28.4 సంవత్సరాలు. ప్రపంచంలోనే అత్యధిక యువ జనాభా వున్న దేశం మనది. అయితే ఈ పరిస్థితి దేశమంతా ఒకే విధంగా లేదు. జనాభా నియంత్రణ కోసం 1952లో ఏర్పడిన కుటుంబ నియంత్రణ జాతీయ కార్యక్రమాన్ని దక్షిణాది రాష్ట్రాలతో పాటు, మరికొన్ని ఈశాన్య రాష్ట్రాలు సమర్థవంతంగా అమలు చేయడంతో ఆయా రాష్ట్రాల్లో జనాభా పెరుగుదల తగ్గింది. జనాభా ఆధారంగా కేంద్ర నిధులు అంటే ఈ రాష్ట్రాలు నష్టపోతాయి. అందుకే 1971 జనాభా లెక్కల ఆధారంగా ఈ రాష్ట్రాలకు 25 శాతం వెయిటేజీ (అదనపు సౌకర్యం) ఇవ్వాలని 1976లో కేంద్రం నిర్ణయించింది. 13వ ఆర్థిక సంఘం వరకూ ఇదే విధానం కొనసాగింది. 2013లో రిజర్వుబ్యాంకు మాజీ చైర్మన్ ప్రొఫెసర్ వై.వి.రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పడిన 14 ఆర్థిక సంఘం ఈ 25 శాతం వెయిటేజీని 17.5 శాతానికి తగ్గించి, 2011 జనాభా లెక్కలకు 10 శాతం వెయిటేజీ ఇచ్చింది. ఈ విధానం దక్షిణాది రాష్ట్రాల ఆర్థిక స్థితిని దిగజార్చింది. ముఖ్యంగా తమిళనాడు, కేరళ రాష్ట్రాలు 13వ ఆర్థిక సంఘం కేటాయించిన నిధుల కంటే 14వ ఆర్థిక సంఘం ఇచ్చిన నిధుల్లో సంవత్సరానికి సుమారు 6 నుండి 8 వేల కోట్లు నష్టపోయాయి. 1971 నుండి 2011 మధ్య ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, బీహార్ రాష్ట్రాల్లో జనాభా రెట్టింపు కాగా, కేరళ, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల్లో గణనీయంగా తగ్గింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో జనాభా పెరుగుదల మందగించింది. 'జనాభా పేరుతో రాష్ట్రాలకు శిక్ష వేస్తారా?' అని 2018 ఏప్రిల్‌లో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ఢిల్లీలో విలేకరుల సమావేశం పెట్టి మోడీని ప్రశ్నించారు. ఇదే నెలలోనే తెలంగాణ అప్పటి ముఖ్యమంత్రి చంద్రశేఖర్ –కేంద్రానికి మనం ఇస్తున్న పన్నుల్లో సగం కూడా తిరిగి కేంద్రం మనకు ఇవ్వడంలేదని, ఉత్తరాది రాష్ట్రాల కోసం మనం కష్టపడాల్సి వస్తుందని–ఘాటుగా మాట్లాడారు. కేరళ, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలు కూడా 14వ ఆర్థిక సంఘం నిర్ణయంపై తీవ్రంగా నిరసన వ్యక్తం చేసాయి. 2005–10 మధ్య కేంద్రం రాష్ట్రాలకు ఇస్తున్న గ్రాంట్స్ లెక్కల ప్రకారం ఉత్తరప్రదేశ్‌కు రూ.1,33,471.45 కోట్లు, బీహార్‌కు రూ.75,648.83 కోట్లు ఇవ్వగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు రూ.50,353.26 కోట్లు, కేరళకు రూ.19,607.72 కోట్లు మాత్రమే కేటాయించారు. దేశ జనాభాలో 16.30 శాతం వున్న ఉత్తరప్రదేశ్ దేశ స్థూల జాతీయ ఉత్పత్తి (జిడిపి)లో కేవలం 8.4 శాతం వాటాను మాత్రమే కలిగి ఉంది. జనాభాలో కేవలం 2.76 శాతం వున్న కేరళ దేశ స్థూల జాతీయ ఉత్పత్తిలో 3.8 శాతం వుంది. కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కేరళ, తమిళనాడు రాష్ట్రాలు దేశ స్థూల జాతీయ ఉత్పత్తిలో 2023–24లో 30 శాతానికి పైగా వాటా కలిగి వున్నాయి. ఇప్పటి వరకు జనాభాకు అదనంగా అనుసరిస్తున్న వెయిటేజీ విధానంలోనే దక్షిణాది రాష్ట్రాలతో పాటు, మరికొన్ని చిన్న రాష్ట్రాలు నష్టపోతుంటే 2026 తర్వాత జనాభా లెక్కల ఆధారంగానే నిధులు కేటాయిస్తే మా పరిస్థితి ఏమిటనేది ఈ రాష్ట్రాల ఆందోళన. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న జనాభా ఆధారిత నిధుల కేటాయింపు, పార్లమెంట్ స్థానాల పునర్విభజన అనేది ప్రపంచీకరణ, మతతత్వ విధానాల అమలులో భాగమే. 1991 నుండి దేశంలో అమలులోకి వచ్చిన ప్రపంచీకరణ విధానాలు అన్ని రాష్ట్రాలను అప్పుల్లో ముంచాయి. రోజువారీ అవసరాలకు కూడా కేంద్రం దగ్గర లేదా ప్రపంచబ్యాంకు, అంతర్జాతీయ బ్యాంకుల దగ్గర దేబిరించాల్సిన పరిస్థితి వచ్చింది. అలాంటి పరిస్థితులు ఎంత బలంగా వుంటే అంతగా ఈ ఆర్థిక సంస్థల షరతులకు రాష్ట్ర ప్రభుత్వాలు లొంగిపోతాయి. కాబట్టే కేంద్రం నుండి గ్రామ పంచాయితీ వరకు ప్రపంచ బ్యాంకు విధానాలు, షరతులు వేగంగా అమలవుతున్నాయి.

# రేవంత్ వర్సెస్ కేటీఆర్ చుట్టూ తెలంగాణ రాజకీయం




తెలంగాణ రాజకీయం గత కొద్దిరోజులుగా రేవంత్ వర్సెస్ కేటీఆర్‌గా నడుస్తోంది. ఓవైపు గత బీఆర్ఎస్ ప్రభుత్వం అవినీతిలో కూరుకుపోయిందని, అసమర్థ పాలనతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని కాంగ్రెస్ ఆరోపిస్తుంటే.. అధికారంలోకి వచ్చి ఏడాదవుతున్నా సీఎం రేవంత్‌కు పాలన చేతకావడంలేదని బీఆర్ఎస్ విమర్శిస్తోంది. రేవంత్ రెడ్డిని బీఆర్ఎస్ టార్గెట్ చేయగా.. కేటీఆర్‌ను కాంగ్రెస్ టార్గెట్ చేస్తోంది. రెండు పార్టీల కంటే ఇద్దరు వ్యక్తుల మధ్య వార్‌గా తెలంగాణ రాజకీయాల్లో గత కొద్దిరోజులుగా కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో కేటీఆర్ ఊచలు లెక్కపెట్టాల్సి వస్తోందంటూ రేవంత్ చేసిన వ్యాఖ్యలు కలకలం రేపుతున్నాయి. భారత రాష్ట్ర సమితి రాజకీయ వ్యూహం పక్కా ప్లాన్ ప్రకారం వెళ్తోంది. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ కన్నా రేవంత్ రెడ్డినే ఎక్కువ టార్గెట్ చేస్తోంది. ఒక్కో సారి కాంగ్రెస్ పార్టీని రేవంత్ నాశనం చేస్తున్నారని రాహుల్ కు చెబుతున్నారు కేటీఆర్. గాంధీభవన్ లో గాడ్సే అని.. గాడ్సే శిష్యుడు రేవంత్ అని తాజాగా కేటీఆర్ ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీని ప్రత్యేకంగా బలహీనం చేయాల్సిన పని లేదు..రేవంత్ ను బలహీనం చేస్తే చాలని బీఆర్ఎస్ భావిస్తోంది. హైకమాండ్ వద్ద రేవంత్ పలుకుబడి తగ్గించగలిగితే..ఆయన పనైపోయినట్లేనని తమ పని సులువు అవుతుందని అనుకుంటున్నారు. కేసీఆర్‌కు ఎదురు లేదు అనుకున్న రోజుల్లో.. ఆయనకు పోటీగా ఉన్న నేత దరిదాపుల్లో లేరు. అయితే కింది స్థాయి నుంచి వచ్చిన రేవంత్ రెడ్డి పదేళ్లలోనే సీన్ మార్చేశారు. కేసీఆర్ కు తానే ధీటైన నేత అని నిరూపించారు. దీంతో ప్రజలు ఆయన వైపు మొగ్గారు. కేసీఆర్ ని గద్దె దించి సీఎం పీఠం అయన ఎక్కారు. ఒక వేళ రేవంత్ కాకపోతే కాంగ్రెస్ పార్టీలో కేసీఆర్ కు ధీటైన నేత ఎవరూ లేరన్న అభిప్రాయం ఉండేది. 2014, 2019 ఎన్నికల్లో కాంగ్రెస్ ఓడిపోవడానికి అదే కారణమని 2023లో గెలవడానికి కేసీఆర్ ధీటైన నాయకత్వం ఉండటమే కారణమని రాజకీయ విశ్లేషకులు చెబుతారు. రేవంత్ రెడ్డి ఇంకా యాభైల్లోనే ఉన్న నాయకుడు. ఆయన ఇప్పుడు సీఎంగా స్థిరపడిపోతే తెలంగాణలో ఆయనకు మించిన లీడర్ ఉండరు. ఈ విషయం రాజకీయాల్లో పండిపోయిన బీఆర్ఎస్ అధినేతకు తెలియనిది కాదు. ప్రస్తుతానికి రేవంత్ కు ఉన్న పవర్ హైకమాండ్ వద్ద ఉన్న పలుకుబడితో ముడిపడి ఉంది. ఆయనను హైకమాండ్ వద్ద బలహీనపరిస్తే ఆటోమేటిక్ గా తెలంగాణలోనూ బలహీనమవుతారని అప్పుడు కాంగ్రెస్ కూ దిక్కుండనది బీఆర్ఎస్ పెద్దలు ఆలోచిస్తున్నారు. అందుకే ఏకపక్షంగా రేవంత్ కుటుంబాన్ని టార్గెట్ చేస్తున్నారు. ఆయనతో పాటు కొడంగల్ నియోజకవర్గాన్ని సోదరుని తరపున చూసుకుంటున్న రేవంత్ సోదరుడు తిరుపతిరెడ్డిపైనా ఆరోపణలు చేస్తున్నారు. ఆయన కుటుంబసభ్యులపై పదే పదే ఆరోపణలు చేస్తున్నారు. విషయం ఉన్నా లేకపోయినా దర్యాప్తు సంస్థలకు ఫిర్యాదులు చేసి ఏదో జరుగుతోందన్న అభిప్రాయం కల్పించే ప్రయత్నం చేస్తున్నారు. బీఆర్ఎస్ వ్యూహం రేవంత్ రెడ్డి కి అర్థమై ఉంటుంది. కాంగ్రెస్ పార్టీని కాదని తనను టార్గెట్ చేస్తున్నారని.. తన కుటుంబాన్ని టార్గెట్ చేయడం ద్వారా కాంగ్రెస్ పార్టీని దెబ్బకొట్టాలని అనుకుంటున్నారని ఆయనకు సులువుగానే అర్థమైపోయి ఉంటుంది. అందుకే విజయోత్సవ సభల్లో రేవంత్ కేసీఆర్ పై తీవ్రంగా విరుచుకుపడుతున్నారు. తాను బీఆర్ఎస్ ను తొక్కకుంటూ వచ్చానని మరోసారి మొలకెత్త నీయనని హెచ్చరికలు జారీ చేశారు. అంటే.. తెలంగాణ రాజకీయం రేవంత్ వర్సెస్ బీఆర్ఎస్ అన్నట్లుగా మారడం స్పష్టమైంది. ఐతే, బీఆర్ఎస్‌కు అర్థంకాని విషయం ఏమిటంటే..ఇప్పుడు కాంగ్రెస్ అధిష్టానం మునపటిలా బలంగా లేదు. పైగా, రేవంత్‌ని దించేస్తే. ఆ స్థాయి ప్రజాకర్షణ కలిగిన నేత ఎవరు? ఈ ప్రశ్నకు కాంగ్రెస్ అధిష్టానం దగ్గర సమాధానం లేదు..అదే రేవంత్ బలం..బీఆర్ఎస్‌కు ఇప్పటికే ఈ విషయం అర్థం కావాలి.

# ట్రంప్ గండంలో హరిత పరివర్తన



డోనాల్డ్ ట్రంప్ రెండో రాకడతో వాతావరణ మార్పు సంక్షోభంపై పోరు భవితవ్యం సందిగ్ధంలో పడింది. మరి రెండు నెలల్లో అమెరికా (హరిత గృహ వాయువుల ఉద్గారంలో చారిత్రకంగానూ, వర్తమానంలోనూ ప్రపంచ అగ్రగామి) అధ్యక్ష పదవీ బాధ్యతలను చేపట్టనున్న ట్రంప్ మహాశయుడు వాతావరణ మార్పు అనే విపత్కర పరిణామాన్ని సందేహిస్తున్న నాయకుడు. వాతావరణ సంక్షోభం అంతకంతకూ తీవ్రతరమవుతున్న ప్రస్తుత కాలంలో శిలాజ ఇంధనాల వినియోగం కొనసాగితీరాలన్న విషయమై గట్టి పట్టుదలతో ఉన్న ప్రపంచ నేత. అధ్యక్ష పదవీ బాధ్యతలు చేపట్టిన వెన్వెంటనే ఇంధన ధరలు తగ్గిస్తానని, హరిత ఇంధన ప్రణాళికలను రద్దు చేస్తానని ట్రంప్ స్పష్టం చేశారు. ఇంధన పరిశ్రమ మళ్లీ 'డ్రిల్ బేబీ డ్రిల్' (2008 అధ్యక్ష ఎన్నికలలో రిపబ్లికన్ పార్టీ నినాదమది. ఇంధన అవసరాలను తీర్చుకునేందుకు పెట్రోలియం, సహజ వాయువు నిక్షేపాలను మరింతగా ఉపయోగించుకోవాలన్న విధానానికి మద్దతుగా ఈ నినాదాన్ని రూపొందించారు. ట్రంప్ ఇటీవలి ఎన్నికలలో దాన్ని పదే పదే ఉపయోగించుకున్నారు) కాలానికి వెళ్లాలని ఆయన సూచిస్తున్నారు. ఏమిటి దీనర్థం? చమురు, సహజ వాయువు అన్వేషణకు ఫెడరల్ ల్యాండ్స్ (అమెరికా జాతీయ ప్రభుత్వం యాజమాన్యంలో ఉన్న భూములు)లో చమురు, సహజ వాయువు నిక్షేపాల అన్వేషణను గరిష్ఠంగా ముమ్మరం చేయడమే. శిలాజ ఇంధనాల పరిశ్రమలపై నియంత్రణలను సడలించాలని కూడా ట్రంప్ గట్టిగా ప్రతిపాదించారు. ప్రస్తుత అధ్యక్షుడు జో బైడెన్ పాలనలోనూ అమెరికా శిలాజ ఇంధన చక్రవర్తిగా వెలుగొందుతోంది! మున్నెన్నడూ ఏ దేశమూ ఉత్పత్తి చేయనంత గరిష్ఠ పరిమాణంలో చమురును అమెరికా ఉత్పత్తి చేస్తోంది. రష్యా కంటే 40 శాతం అధికంగా చమురును అమెరికా ఉత్పత్తి చేస్తోంది. మళ్లీ శిలాజ ఇంధనాల ఉపయోగాన్ని తీవ్రతరం చేసుకోవాలన్న ట్రంప్ అభిలాష మన ధరిత్రి ఆరోగ్యానికి ఎటువంటి ఆపదగా పరిణమించనున్నదో మనం అర్థం చేసుకుతీరాలి. పునరుద్ధరణీయ ఇంధన వనరులు, విద్యుత్ వాహనాల విషయంలో బైడెన్ ప్రభుత్వ ప్రణాళికలను ట్రంప్ తీవ్రంగా వ్యతిరేకించారు. అవి 'పరిశ్రమ వినాశనకారులు', 'ఉద్యోగాలను భారీగా నష్టపరిచే'వని ఆయన విమర్శించారు. అంతేకాకుండా 'చైనా అనుకూల', 'అమెరికా వ్యతిరేక' మైనవిగా ఆయన నిక్కచ్చిగా అభివర్ణించారు. మొత్తం మీద ఆయన గత కాలం వ్యాపార, పారిశ్రామిక రీతులకు వెళ్లాలని ఆకాంక్షిస్తున్నారు. ధరిత్రికి, మానవాళి మనుగడకు ముంచుకొస్తున్న పెనుముప్పును నిరోధించేందుకు ఉత్పత్తి కార్యకలాపాల హరిత పరివర్తన అనివార్యమనే భావననే ట్రంప్ నిర్ద్వంద్వంగా తిరస్కరిస్తున్నారు. ఈ నేపథ్యంలో వాతావరణ మార్పుపై ప్రపంచ దేశాల సమష్టి పోరుకు అమెరికా ఎలాంటి దోహదం చేయనున్నది అన్నదే ఇప్పుడు మనముందున్న ప్రశ్న. వాతావరణ మార్పు నెదుర్కోవడానికి ఉద్దేశించిన అంతర్జాతీయ ఒప్పందాల భవితవ్యమేమిటి? ఈ ప్రశ్నను మనం అడగవలసిన అవసరమున్నది. ఎందుకంటే 2024లో ట్రంప్ విజయం యాదృచ్ఛికమైనది కాదు. 2016లో ఆయన మొదటిసారి గెలిచినప్పుడు ఆయన దేనిని అంగీకరిస్తారు, దేనిని వ్యతిరేకిస్తారో అన్న విషయమై ప్రపంచ దేశాలకు గానీ, అసలు అమెరికా ప్రజలకు గానీ కచ్చితమైన అవగాహన లేదు. వాతావరణ మార్పు వాస్తవాన్ని నిరాకరించడంతో సహా వివిధ అంశాలపై తన స్పష్టమైన వైఖరి పట్ల సంపూర్ణ ఏకీభావంతోనే అమెరికా ఓటర్లు తనను గెలిపించారనే దృఢ విశ్వాసంతో ట్రంప్ మళ్లీ అధికార పగ్గాలను చేపట్టబోతున్నారు. ఈ దృష్ట్యా ఆయన నిర్ణయాలు, చర్యలు ఎలా ఉన్నా మనం ఆశ్చర్యపోనక్కరలేదు. మానవాళి మనుగడకు అంతకంతకూ పెరుగుతున్న ముప్పును నిరోధించే ప్రగతిశీల, ప్రభావదాయక చర్యలు చేపట్టేందుకు ప్రపంచం ఎలా ముందుకు సాగాలి? అన్నదే మన ముందున్న ప్రశ్న. వాతావరణ మార్పును నిరోధించాలని ప్రపంచానికి చెప్పుతూనే భారీ పరిమాణంలో శిలాజ ఇంధనాలను ఉత్పత్తి చేస్తున్న అమెరికా నయవంచన ధోరణిని అటుంచితే వాతావరణ చర్య (క్లైమేట్ యాక్షన్)కు నిబద్ధత విషయంలో జోబైడెన్ తనకు ముందున్న అధ్యక్షుల కంటే భిన్నమైన పరిపాలకుడు అనడంలో సందేహం లేదు. 2030 సంవత్సరం నాటికి హరిత గృహ వాయువుల ఉద్గారాన్ని 2005 నాటి స్థాయికి 50 నుంచి 52 శాతం మేరకు తగ్గించాలనే లక్ష్యాన్ని బైడెన్ నిర్దేశించారు. 2035 నాటికి 100 శాతం కర్బన కాలుష్య రహిత విద్యుదుత్పత్తికి ఆయన నిబద్ధమయ్యారు. పర్యావరణంపై ప్రతికూల ప్రభావాలు సాధ్యమైనంత తక్కువగా ఉండే హరిత సాంకేతికతల అభివృద్ధికి పెట్టుబడులను ప్రోత్సహించేందుకు బైడెన్ చొరవతో కాంగ్రెస్ ఆమోదించిన ద్రవ్యోల్బణ తగ్గింపు చట్టం విశేష దోహదకారిగా ఉన్నది. హరిత గృహ వాయువు ఉద్గారాలను అరికట్టేందుకు అమెరికా చిత్తశుద్ధితో నిబద్ధమయితే ప్రపంచ దేశాలు అన్నీ అదే బాటలో పయనించడం అనివార్యమవుతుంది. అంతే కాకుండా వాతావరణ మార్పుపై మనం మరింత సమష్టిగా కార్యాచరణకు పూనుకునే అవకాశాలు మెరుగుపడతాయి. ఇంత మాత్రాన మనం సమస్య నుంచి పూర్తిగా బయటపతామని నేను చెప్పబోవడం లేదు. బైడెన్ నేతృత్వంలో అమెరికా నిబద్ధత హరిత పరివర్తనకు ఒక సానుకూలతను సృష్టించిందనడంలో సందేహం లేదు. వాతావరణ మార్పుపై 2015 పారిస్ ఒప్పందం, ఐక్యరాజ్యసమితి ఒడంబడిక మొదలైన అంతర్జాతీయ ఒప్పందాల నుంచి అమెరికాను ఉపసంహరించేందుకు ట్రంప్ నిర్ణయం తీసుకుంటారా అనేది ఇప్పుడు అందరినీ వేధిస్తున్న ప్రశ్న. ఆయన తప్పకుండా అమెరికాను ఆ ఒప్పందాల నుంచి బయటపడేస్తారనే అత్యధికులు విశ్వసిస్తున్నారు. అదే జరిగితే కార్బన్%–%డై%–%ఆక్సైడ్, ఇతర హరిత గృహ వాయువుల ఉద్గారాలను తగ్గించేందుకు ప్రపంచ దేశాల ప్రయత్నాలకు తీవ్ర విఘాత మేర్పడుతుందనడంలో సందేహం లేదు. సదరు ఉద్గారాల ప్రతికూల ప్రభావాలను తగ్గించే, పర్యావరణ హితకరమైన పద్ధతులను అనుసరించేందుకు అభివృద్ధి చెందుతున్న దేశాలకు తగు ఆర్థిక సహాయమందించే లక్ష్యంతో ఒక అంతర్జాతీయ సహకార ఒప్పందాన్ని రూపొందించడం కష్టతరమవుతుంది. ఇదొక కఠోర వాస్తవం. దీనితో మనం తలపడాలి, మరో మార్గం లేదు.

## పద్మశాలీలను బీసీ ఏగ్రూపులో చేర్చాలి..

**-మారం శ్రీనివాస్**



**మిర్యాలగూడ ఆర్సీ, నవంబర్22(తరంగాలు):** సామాజిక నేత మారం శ్రీనివాస్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్‌కి పద్మశాలీల సమస్యలను వివరించారు. పద్మశాలీలు తాము పుట్టుకతోనే బట్టలు నేస్తూ జీవనం సాగించేవారు గానీ, ప్రస్తుతం ఆ వృత్తి నిరవధికంగా తగ్గిపోవడంతో కష్టకాలంలో నెట్టుకొస్తున్నారు. తెలుగు రాష్ట్రాల్లో పద్మశాలీల కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నాయి. మహిళలు, పిల్లల విద్యా పోషణకు సరిగ్గా ఆసరా లభించకపోవడం, ప్రభుత్వ సంక్షేమ పథకాలలో హక్కులు చేరకపోవడం కారణంగా కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పద్మశాలీలను బీసీ ఏ గ్రూపులో చేర్చడం ద్వారా ఉద్యోగావకాశాలు,సంక్షేమ పథకాలు అందించే అవకాశముందని,అలాగే, ఇతర వృత్తులు చేసుకునేందుకు సబ్సిడీ రుణాలు అందించాలని కోరారు.మనం ఆవేదనను పరిగణనలోకి తీసుకుని న్యాయం చేయాలని మారం శ్రీనివాస్ తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్‌కు విజ్ఞప్తి చేశారు.

## 357వ రోజు అన్నదానం

**యువ నేతాజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహణ**



**వరంగల్ ప్రతినిధి,నవంబర్ 22(తరంగాలు)** యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో పరకాల పట్టణం హనుమకొండ జిల్లా కు చెందిన పావుశెట్టి తరుణ్ పుట్టినరోజు సందర్భంగా పావుశెట్టి శ్రీనివాస్ - వినోద దంపతుల సహకారంతో స్వయంకృషి మహిళా సొసైటీ వృద్ధాశ్రమం ములుగు రోడ్డు హనుమకొండ లో ఉన్న వృద్ధులకు 357వ రోజు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పావుశెట్టి శ్రీనివాస్ - వినోద,పావుశెట్టి తరుణ్,యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్,వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు ( స్విమ్మర్ రాజు ),కానిస్టేబుల్ బొట్టు కమలాకర్,కోలా రాజేష్,ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్,అలువల పృథ్వి , ఉప్పరపల్లి రాజ్ కుమార్ , మునిగాల రాంప్రసాద్ , సృజన,జ్యోతి,భావన , బిటుకూరి యాకయ్య , పాలకుర్తి విష్ణు,ఎస్.కె ముస్తఫా,లీగల్ అడ్వైజర్ రాచకట్ల కృష్ణ ( హైకోర్ట్ అడ్వకేట్ ),ఊరటి రవికుమార్,యాద రవికుమార్,చెలిమల్ల అశోక్ కుమార్,తూనం రాము , సి.ఐ.ఎస్.ఎఫ్ కానిస్టేబుల్ వైనాల రమేష్,మోడెం రాజశేఖర్ గౌడ్,నాగవెళ్ళి కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రక్షణ సమితి టీఆర్ఎస్ (డి)నిరుద్యోగుల పక్షాన పోరాడుతుంది

**-రాష్ట్ర అధ్యక్షులు నరాల సత్యనారాయణ**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** తెలంగాణలో 35 లక్షల మంది నిరుద్యోగులు ఉన్నారని,వారికి సరైనటువంటి ఉద్యోగ అవకాశాలు లభ్యం కావడం లేదని టిఆర్ఎస్ (డి) రాష్ట్ర అధ్యక్షులు నరాల సత్యనారాయణ ఆవేదన చెందారు. పేద తల్లిదండ్రులు కోచింగ్ సెంటర్లకు పంపించి లక్షల రూపాయలు ఖర్చుపెట్టి నప్పటికీ సరైనటువంటి నోటిఫికేషన్లు లేకపోవడం, నోటిఫికేషన్లు పడిన అవి కోర్టులకు పోవడం,పేపర్ లీకేజీ వల్ల చాలామంది విద్యార్థులు నష్టపోయారు.నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి లేదు. నిరుద్యోగులకు ప్రభుత్వ కోచింగ్ సెంటర్లు లేవు. నిరుద్యోగులకు స్వయం ఉపాధి పథకాలు లేవు.ప్రైవేటు సంస్థలు కూడా మొండి చేయి చూపిస్తున్నాయి. ప్రభుత్వమే వారిని ఆదుకోవాల్సిన అవసరం ఉన్నది.ప్రభుత్వ రంగము ఎన్ని ఉద్యోగ అవకాశాలను కల్పించగలుగుతుంది,ప్రవేట్ రంగము ఎన్ని ఉద్యోగ అవకాశాలను కల్పించగలుగుతుంది అనేది చూసి ఒక అంచనా వేసి దాని ప్రకారం వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించి.మిగతా నిరుద్యోగులకు సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ కల్పించి,మిగతా వారికి నిరుద్యోగ భృతి కల్పిస్తే నిరుద్యోగం అనేది పూర్తిస్థాయిలో రూపుమాపవచ్చు అని తెలంగాణ రక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు నరాల సత్యనారాయణ తెలియజేశారు.

# బిఆర్ఎస్ నాయకులు చిల్లర రాజకీయాలు మానుకోవాలి

**-కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుంచు సంతోష్**




**తరంగాలు న్యూస్ తొర్రూర్...** బిఆర్ఎస్ నాయకులు చిల్లర రాజకీయాలు మానుకోవాలి, దొంగే దొంగ అన్న చందంగా బి ఆర్ఎస్ నాయకుల తీరు ఉందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుంచు సంతోష్ అన్నారు. శుక్రవారం తొర్రూర్ లో ఉన్న కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ....గత 10 ఏళ్ల బిఆర్ఎస్ పాలనలో తెలంగాణ రాష్ట్ర ప్రజలను ఆర్థికంగా రాజకీయంగా సామాజికంగా దోపిడి చేసిన బీఆర్ఎస్ కుహన నేతల్లారా మీరు చెప్పే మాయమాటలకు ఈ తెలంగాణ ప్రాంత ప్రజలు మోసపోవడానికి సిద్ధంగా లేరనే సంగతి మరిచిపోవద్దన్నారు. విధానాల వల్లనే తెలంగాణ ప్రాంత ప్రజలు గత అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి బుద్ధి చెప్పి పార్లమెంటు ఎన్నికల్లో బొందపెట్టిన మీ తీరు మారకపోవడం సిగ్గుచేటు అన్నారు. ఆనాడు మీ పాలనలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల ప్రజల బాధలు కనిపించలేదా అని ఆయనప్రశ్నించారు. మీ పాలనలో అన్ని వర్గాల ప్రజల్ని మోసగించిన నీచ చరిత్ర మీది అన్నారు. ధరణి పేరుతో వేలాది ఎకరాల భూములను కబ్జా చేసి ఆర్థిక దోపిడీకి పాల్పడ్డ చరిత్ర బిఆర్ఎస్ పార్టీ నాయకులది అన్నారు, అసెంబ్లీ ఎన్నికల్లో నిష్పక్షపాతంగా పాలకుర్తి నియోజకవర్గం అభివృద్ధి ఏకైక లక్ష్యంగా, ఎలాంటి స్వార్ధ రాజకీయాలకు తావు లేకుండా సేవా దృక్పథంతో పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డిలు బరిలో పోటీ చేసి గెలుపొందిన సమ్మక్క సారక్క వారసులు చాకలి ఐలమ్మ సాహసం కలిగిన వీర వనితలు యశస్విని ఝాన్సీ రెడ్డిలన్నారు. పాలకుర్తి నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలనే ఆకాంక్షతో పని చేస్తున్న నిస్వార్ధ నాయకురాళ్లపై, కాంగ్రెస్ పార్టీ, పై బురద జల్లాలని చూస్తే బిఆర్ఎస్ ఆర్ఎస్ పార్టీ నాయకులకు రాజకీయ పుట్టగతులు ఉండవని హెచ్చరించారు. ఇందిరమ్మ పాలనలోని అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని, తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఆకాంక్షించి కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇవ్వడం జరిగిందని, ఆయన ఈసందర్భంగా గుర్తు చేశారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల ప్రజలకు రాష్ట్రంలో ఏ ఒక్కరి కూడా డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వకుండా ఒక్క రేషన్ కార్డు కూడా మంజూరు చేయకుండా,ప్రజలకు ప్రశ్నించే అధికారం లేకుండా చేసి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసి ,నిరంకుశ పాలన కొనసాగించిన బి ఆర్ఎస్ నాయకులు అధికారం పోయి 11 నెలలు గడవకముందే "గుమ్మడికాయ దొంగలు ఎవర్రా అంటే జబ్బలు చరుచుకున్న తీరుగా " బి ఆర్ఎస్ నాయకులు మాట్లాడడం సరికాదన్నారు. అటవీ ప్రాంతంలో పోడు భూములకు పట్టాలు ఇవ్వకుండా గిరిజనులపై ఫారెస్ట్ అధికారులతో దాడులు చేసిన నీచ సంస్కృతి బి ఆర్ఎస్ పార్టీ నాయకులదన్నారు.ఇలాంటి "వ్యక్తులే అవ్వకు బువ్వ పెట్టలేని వాడు చిన్నమ్మకు బంగారు గాజులు చేపిస్తానన్న చందంగా" మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. బిఆర్ఎస్ నాయకుల్లారా కాంగ్రెస్ పార్టీ పైన గాని ఎమ్మెల్యే ఝాన్సీ రెడ్డి ల పైన కానీ తప్పుడు మాటలు మాట్లాడితే, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. మీ మాటల్లో గాని మీపార్టీ మాటల్లో ఏదైనా నిజం ఉంటే కాంగ్రెస్ పార్టీ నాయకులమైన మేము బహిరంగ చర్చకు సిద్ధమని ఆయన సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుంచు సంతోష్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు జాటోత్ రవి ధర్మారం మహేందర్ నడిగడ్డ సంపత్, మొగిలి, బానోత్ సాగర్ మధు ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ గ్రంథాలయమును అంగన్వాడిగా మార్చిన వైనం....?






**-గ్రంథాలయం లేక గ్రామాల్లో ఇబ్బంది పడుతున్న నిరుద్యోగులు, విద్యార్థులు**



**తరంగాలు న్యూస్ తొర్రూర్....** మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం అమ్మపురం గ్రామంలో గత రెండు సంవత్సరాల క్రితం నిర్మించిన గ్రామ గ్రంథాలయం ను అంగన్వాడి సెంటర్ గా మార్చారని కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి డోనక దర్గయ్య అమ్మపురం గ్రామం నిరుద్యోగులు, విద్యార్థులు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో కెవిపిఎస్ మండల అధ్యక్షుడు వేల్పుల మహేష్, జిల్లా సహాయ కార్యదర్శి డోనక దర్గయ్య మాట్లాడుతూ... గత రెండు సంవత్సరాల క్రితం నిర్మించిన అమ్మపురం గ్రామ గ్రంథాలయం విద్యార్థులకు నిరుద్యోగులకు ఉపయోగపడాలని నోటిఫికేషన్లకు అప్లై చేసిన విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ అన్ని రకాల పుస్తకాలు గ్రంథాలయంలో ఉంటాయని వారు చదువుకొని ప్రభుత్వ ఉద్యోగాలు సంపాదించాలని గ్రంథాలయాలు ఏర్పాటు చేస్తే ఆ గ్రంథాలయాన్ని విద్యార్థులకు, నిరుద్యోగులకు చదువుకున్న వారికి ఉపయోగపడకుండా గ్రంథాలయంలోని పుస్తకాలు, స్టడీ మెటీరియల్స్ ,టేబుల్స్ అన్ని పక్కకు నెట్టి అట్టి గ్రంథాలయాన్ని అంగన్వాడి సెంటర్ గా మార్చడం జరిగిందని తెలిపారు. మధ్యతరగతి నిరుపేద కుటుంబాలలో చదువుకున్న విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని చాలామంది విద్యార్థులు చదువుకోడానికి స్టడీ మెటీరియల్స్ లేక ఇబ్బంది పడుతున్న వారికి గ్రంథాలయం లో మెటీరియల్స్ ఏర్పాటు చేస్తే గ్రంథాలయం ఉపయోగపడుతుందని గ్రామాలలో గ్రంథాలయాలను పెట్టడం వలన చాలామంది విద్యార్థులకు, నిరుద్యోగులకు ఉపయోగపడుతుందని వారు ఉద్యోగాలు సాధించి ఉన్నత శిఖరాలకు ఎదుగుతారని ఆయన తెలిపారు. అమ్మపురం లో నిరుద్యోగుల కోసం గ్రంథాలయం ఏర్పాటు చేసి గ్రంథాలయంలో ఉండవలసిన మెటీరియల్స్ ఎక్విప్మెంట్స్ ఏర్పాటు చేసి ఓపెనింగ్ చేయకుండా ఉండడం వలన మాజీ గ్రామ సర్పంచ్ గ్రంథాలయంలో అంగన్వాడీ పెట్టుకోమని చెప్పాడం వలన గ్రంథాలయంలో ఉన్న స్టడీ మెటీరియల్స్ అన్ని పక్కకు నెట్టు వేసి ఒక అంగన్వాడి సెంటర్ గా మార్చారని స్థానికులు తెలిపారు. అంగన్వాడి సెంటర్ పక్కన మూడు రూములు నిర్మించి వృధాగా వదిలేశారని వాటిని గ్రంథాలయాన్ని కలిపి పెద్ద గ్రంథాలయంగా చేసి అమ్మపురం గ్రామంలో ఉండే విద్యార్థులు యువత నిరుద్యోగులు ఉపయోగించుకొని ప్రతిరోజు గ్రంథాలయంలో చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని కోరారు.ఈ కార్యక్రమంలో డొనక రాజు, బి ఏకాంబరం, జి శీను, కళ్యాణి శీను, మస్తాన్, పస్తం సైదులు, కడియం శీను, రేకొండ సుధాకర్, రజనీకాంత్, జి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొన్న బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య



**జఫర్గడ్ నవంబర్22(తరంగాలు)** మండల కేంద్రంలో లకవాత్ సుభద్ర రవీంద్ర నాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన హనుమాన్ భారీ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో స్టేషన్ ఘనపూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య పాల్గొని గ్రామ సభ్యులతో కలిసి హనుమాన్ విగ్రహాన్ని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామస్థులు స్టేషన్ ఘనపూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం స్టేషన్ ఘనపూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అన్ని మతాలను గౌరవిస్తూ ఆధ్యాత్మికతకు పెద్దపీటవేస్తున్నారన్నారు. యాదగిరిగుట్ట తెలంగాణ రాష్ట్రంలో ప్రసిద్ధి చెందుతుందని కొండగట్టు వద్ద హనుమాన్ భారీ విగ్రహ ఏర్పాటు చేయడం జరిగింది . అలాగే ప్రతి చోట ఆధ్యాత్మికతను పెంచుతూ సనాతన హిందూ ధర్మాన్ని కాపాడుతూ అన్ని మతాలకు కులాలకు కావలసిన మందిరాలతో పాటు గ్రామదేవతల గుళ్లను రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించి నిర్మాణాలు చేపడుతున్నామన్నారు.అదేవిధంగా ప్రతి ఒక్కరూ భక్తిలో నిమగ్నం అవుతూ హిందూ ధర్మాన్ని ఆచారాలను కాపాడుకోవాలన్నారు. భారతదేశంలో హిందూ ధర్మానికి ఉన్న ప్రాచుర్యం విభిన్న సంస్కృతలకు ఆదర్శంగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అందుబాటులో ఉన్న ప్రజాప్రతినిధులు గ్రామ ప్రజలు వివిధ గ్రామాల నుంచి వచ్చిన భక్తులు పాల్గొన్నారు.

# దివ్యాంగులు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలి

-దివ్యంగులకు అండగా రాష్ట్ర ప్రభుత్వం
- దివ్యాంగుల క్రీడా పోటీలను ప్రారంభించిన ఎంపీ డాక్టర్ కడియం కావ్య







**వరంగల్ ప్రతినిధి,నవంబర్22(తరంగాలు)** దివ్యాంగులు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు.శుక్రవారం హనుమకొండ జేఎన్ఎస్ స్టేడియంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా దివ్యాంగుల క్రీడా మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ క్రీడా పోటీలకు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తో కలసి ఎంపీ డా. కడియం కావ్య ముఖ్యఅతిథిగా హాజరై జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ సమాజంలో దివ్యాంగులు అందరితోపాటు సమానమేనని, ప్రభుత్వం దివ్యాంగులకు అండగా ఉంటుందన్నారు.తాను రాజకీయాల్లోకి రాకముందే స్వచ్ఛంద సంస్థలతో దివ్యాంగులకు అనేక కార్యక్రమాలు నిర్వహించామన్నారు. బ్యాటరీ సైకిల్స్,కృత్రిమ కాలు, చేతు అవయవాలు అంద జేశామన్నారు.చిన్నారుల్లో జన్యుపర లోపాలను అంగన్ వాడీ సెంటర్లలో ముందస్తుగానే గుర్తించాలన్నారు.వారికి ప్రత్యేకంగా స్పీచ్ థెరపీ, మానసిక వైద్య నిపుణుల ద్వారా చికిత్స అదిస్తే 80 శాతం వ్యాధి బారి నుండి బయటపడే అవకాశాలు ఉంటాయని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం డబుల్ బెడ్ రూం ఇళ్లలో 5శాతం దివ్యాంగులకు రిజర్వేషన్ కల్పించి మంజూరు చేశారన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా సంక్షేమ శాఖ అధికారి జయంతి,ఇంచార్జి డివైఎస్ఓ శ్రీమన్నారాయణ, ఉపాధ్యాయ సంఘ జిల్లా అధ్యక్షులు మహేందర్, దివ్యాంగ ప్యారా జెనరల్ సెక్రటరీ ప్రశాంత్,రాష్ట్ర రెడ్ క్రాస్ సొసైటీ ఈసీ మెంబర్ ఈ వి శ్రీనివాస్,అనురాగ్ హెల్పింగ్ సొసైటీ చైర్మన్, కయూ పాలకమండలి సభ్యురాలు డాక్టర్ అనితా రెడ్డి,ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కులమతాలకతీతంగా సమ్మిగౌడ్ ఫౌండేషన్ చేయూత

-కాంగ్రెస్ సీనియర్ కార్యకర్త కుటుంబానికి చిలువేరు సమ్మి గౌడ్ పరామర్శ
-వారి కుటుంబాన్ని పరామర్శించి 50 కేజీల బియ్యం నెలసరి నిత్యావసర వస్తువులు అందజేత



**కేసముద్రం, నవంబర్ 22,( తరంగాలు)** కేసముద్రం విలేజ్ కి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త ఎస్కే.మహిముద్ ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి భార్య గౌసియా కుమారుడు సాదిక్ కూతురు రేష్మా లను పరామర్శించి మహిమూద్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ నివాళులు అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపి వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించారు సమ్మి గౌడ్ ఫౌండేషన్ చైర్మన్ గోపా డివిజన్ అధ్యక్షులు కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్..అనంతరం వారి కుటుంబానికి 50 కేజీల బియ్యం నెలకు సరిపడా నిత్యవసర వస్తువులను అందజేసి మేమున్నాం మీకు అండగా అనే మనోధైర్యాన్ని కల్పించారు.ఈ సందర్భంగా కేసముద్రం విలేజ్ ముస్లింల కుల పెద్దమనిషి షేక్ యాకూబ్ పాషా మాట్లాడుతూ ఏ గ్రామం లోనైనా సరే పేద కుటుంబాలలో ఎవరైనా జరిగిపోయినట్లయితే వెంటనే స్పందించి వారి కుటుంబం లో ఒక సభ్యుడిగా వారి కష్ట సుఖాల్లో పాలుపంచుకుంటున్న సమ్మిగౌడ్ ఫౌండేషన్ వారిని యాకుబ్ పాషా తో పాటు అక్కడికి వచ్చిన ప్రతీ ఒక్కరు అభినందించారు. ఈ పరామర్శలో సమ్మి గౌడ్ వెంట ఫౌండేషన్ సభ్యులు ఎర్రం శెట్టి అశోక్, కొండేటి కళాధర్, పబ్బతి ప్రశాంత్ గౌడ్, తేజ,కొమ్ము రాహుల్,తుంపిల్ల వెంకన్న, గాజగోని వీరన్న, డొనికల రాజు,ఉట్కూరి రాజు,వల్లందాసు మహేష్,కీర్తి రజిని,నజీర్, మహమ్మద్, ప్రభాకర్,లక్ష్మి, ఉమా,ఎస్ కే యాకూబి, తహేరా,రాజమ్మ, దేవి,సవిత,భాగ్య, సోమక్కయాకమ్మ తదితరులు పాల్గొన్నారు.

# రైతులను ఇబ్బందులకు గురిచేయొద్దు

-సరైన శాతం,నాణ్యతా ప్రమాణాలతో దాన్యం వచ్చిన రోజే ధాన్యాన్ని కొనుగోలు చేసి అదే రోజు మిల్లులకు పంపించాలి
-రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**నల్గొండ ఆర్సీ,నవంబర్ 22(తరంగాలు)** సరైన శాతం,నాణ్యతా ప్రమాణాలతో కొనుగోలు కేంద్రానికి దాన్యం వచ్చిన రోజే ధాన్యాన్ని కొనుగోలు చేసి మిల్లులకు పంపించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులను ఆదేశించారు. శుక్రవారం ఆయన రాష్ట్ర రోడ్లు,భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తో కలిసి నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలో ఉన్న కొత్తపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు . ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులు రైతులతో ముఖాముఖి మాట్లాడారు. అంతేకాక కొనుగోలు కేంద్రానికి వచ్చిన దాన్యం తేమ శాతాన్ని,తేమ కొలిచే యంత్రం ద్వారా పరిశీలించారు.అనంతరం కేంద్రం నిర్వాహకురాలితో మంత్రి మాట్లాడుతూ తేమ సరిగా వస్తున్నదా? తూకం సరిగా చేస్తున్నాదా? అని అడిగారు. అంతేగాక సరైన తేమ,నాణ్యత ప్రమాణాలతో వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి అదే రోజే కొనుగోలు చేసి మిల్లులకు పంపించాలన్నారు.దాన్యం విషయంలో రైతులను ఇబ్బందులకు గురి చేయవద్దని అన్నారు.కొత్తపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రంలో నిర్వాహకులు ధాన్యాన్ని ఎప్పటికప్పుడే కొనుగోలు చేయడం,ధాన్యం అమ్మిన రైతులకు వెంటనే చెల్లింపులు చేస్తుండడం పట్ల మంత్రులు అభినందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు మంత్రుల వెంట ఉన్నారు.

# చెకుముకిలో జిల్లా స్థాయికి ఎంపిక



**కేసముద్రం, నవంబర్ 22,( తరంగాలు)** మండలంలోని శ్రీ వివేకవర్ధిని విద్యార్థులు చెకుముకిలో జిల్లా స్థాయి కి ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్, జనవిజ్ఞాన వేదిక జిల్లా ఉపాధ్యక్షులు చిర్ర యాకాంతం గౌడ్ తెలిపారు. శుక్రవారం పాఠశాలలో జిల్లా స్థాయికి ఎంపికైన ఎస్ డి. హర్సియా, బి.ఓం సాయి, ఎస్, లోకేష్ లను ఘనంగా సన్మానించారు. అనంతరం యాకాంతం గౌడ్ మాట్లాడుతూ జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన చెకుముకి మండల స్థాయి పరీక్షలో ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయికి ఎంపికవడమే కాకుండా జిల్లాలోనే పాఠశాలకు చెందిన విద్యార్థులు 33/40 మార్కులతో ప్రథమ స్థానంలో ఉండటం విశేషం అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను చెకుముకి పరీక్షకు సిద్ధం చేసిన సైన్సు ఉపాధ్యాయులు ఎండి. హఫీజ్ పాషా, కె. సుభాష్ ను అభినందించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ చిర్ర నరేష్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



**జఫర్గడ్ నవంబర్ 22(తరంగాలు)** మండలంలోని ఓబులపూర్ గ్రామంలో గురువారం రోజున వల్లెపు రాజు అనారోగ్యంతో మరణించడం జరిగింది. వారి భౌతిక గాయానికి పూలమాలవేసి నివాళు అర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం 5000 రూపాయలు సాయం చేసిన జఫర్గడ్ పాక్స్ చైర్మన్ తీగల కరుణాకర్ రావు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ గ్రామ పార్టీ అధ్యక్షులు మాజీ వార్డు మెంబర్లు వడ్డెర కులస్తులు గ్రామ పెద్దలు నాయుకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు యూత్ సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# చిన్న లక్ష్మి కుటుంబ సభ్యులకు ఆర్థిక చేయుత



**ఆలేరు ఆర్సీ, నవంబరు 22(తరంగాలు) :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం సాయిగూడెం గ్రామం లో శుక్రవారం రోజున ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సేవలను ఆదర్శంగా తీసుకొని ఐలయ్య స్ఫూర్తితో వారి ఆదేశాల మేరకు భయ్యా జ్ఞానేందర్ సహాయ సహకారం ఇటీవల సాయిగూడెం గ్రామంలో మరణించిన దంతూరి చిన్న లక్ష్మి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలేరు పట్టణ అధ్యక్షులు ఎంఏ ఎజాజ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. మరియు సాయిగూడెం గ్రామ శాఖ అధ్యక్షులు నల్లమాస రమేష్, ఉపాధ్యక్షులు సురేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు నల్లమాస కృష్ణ, గంగాధరి ఉపేందర్, చింతకాయల శీను, మైల శ్రీశైలం, దంతూరి వెంకటేష్, శ్రీ రామోజీ రమేష్, బొడ్డు మల్లేష్,ఎండీ మక్బూల్, గడిపే యాదెల్లి, గజ్జల శేఖర్, బయ్య రాజు, గోవిందు, మల్లేష్, బొడ్డు శివ, ఆలెట్ సాగర్, యువజన నాయకుడు వరప్రసాద్, గ్రామస్తులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎంగేజ్మెంట్ వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెసు పార్టీ నాయకులు



**ఆలేరు ఆర్సీ, నవంబరు 22(తరంగాలు) :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల యూత్ కాంగ్రెస్ నాయకుడు చిత్తర్ల అనిల్ గౌడ్ సోదరి ఎంగేజ్మెంట్ వేడుకలో పాల్గొన్న ఆత్మకూరు(ఎం)మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు యాస లక్ష్మారెడ్డి, ముద్దసానీ సిద్దయ్య గౌడ్, మామిడి మోహన్ రెడ్డి, బత్తిని ఉప్పలయ్య గౌడ్,దీగోజు నర్సింహ్మా చారి, నాగం లక్ష్మారెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# రైతులు ధాన్యాన్ని పంటక్షేత్రాల్లోనే శుభ్రపరచుకొని రావాలి



**కేసముద్రం,నవంబర్ 22, (తరంగాలు)**
రైతులు తమ ధాన్యాన్ని పంట క్షేత్రాల్లోనే తుర్పాల పట్టి, మట్టి పెల్లలు లేకుండా,ఆరబెట్టుకొని రావాలని తద్వారా ధాన్యం కొనుగోలు ఆలస్యం అవకుండా తొందరగా ధనసరి వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ మద్రి రంగారావు అన్నారు.ఉప్పరపల్లి, కాట్రపల్లి, వెంకటగిరి గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు సన్న రకాలు ఈ సీజన్లో అధిక సంఖ్యలో పండించారని రైతులు ధాన్యాన్ని తమ పంట క్షేత్రాల్లోనే మాయిచ్చర్ వచ్చేలాగా తీసుకువస్తే వెంటనే కాంటాలు అవుతాయని కొనుగోలు కేంద్రాలకు సరైన నాణ్యతతో వస్తే ప్రభుత్వ మద్దతు ధర కూడా లభిస్తుందని ఈ సందర్భంగా వారు వ్యవసాయ అధికారి వెంకన్న రైతులు సన్నాలను దొడ్డు రకాల ధాన్యాలను వేరుచేసి తీసుకురావాలని, ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతుకు మద్దతు ధర లభిస్తుందని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమాలలో జిల్లా అధికారి అజయ్ ప్రవీణ్, సహకార బ్యాంక్ సీఈవో మల్లారెడ్డి,ఏఈఓ శ్రీనివాస్,సహకార సంఘం డైరెక్టర్లు పబ్బతి సారంగం,మంచాల వీరన్న,లేదల్ల సత్యనారాయణ,మెట్టు రవీందర్, సారయ్య,తండ సంపత్,సత్యనారాయణ,వెంకన్న, రైతులు షబ్బీర్, సత్యనారాయణ, సెంటర్ ఇన్చార్జిలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ఎమ్మెల్యే యాదగిరి రెడ్డి వర్ధంతి



**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో శుక్రవారం భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో స్వతంత్ర సమరయోధుడు మాజీ శాసనసభ్యులు కామ్రేడ్ గుర్రం యాదగిరిరెడ్డి ఐదవ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి యానల దామోదర్ రెడ్డి పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ వలిగొండ మండల కార్యదర్శి ఫోలేపాక యాదయ్య నల్గొండ పట్టణ కార్యదర్శి సుద్దాల సాయికుమార్ మత్స లక్ష్మీనారాయణ బొడిగె,సుదర్శన్ వెంకటేశం నరసింహ గోరయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఏటూరునాగారంలో జరిగే జిల్లా మహా సభను జయప్రదం చేయాలి.

**-సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు.సాంబశివ**




**తరంగాలు/నూగూరు వెంకటాపురం :-**
మండల కేంద్రము లో స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయంలో కట్ల చారి అధ్యక్షతన మండల కమిటీ సమావేశం జరిగింది ఈ యొక్క సమావేశానికి సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బీరెడ్డి సాంబశివ హాజరై మాట్లాడుతూ డిసెంబర్ నెలలో 6,7తేదీలలో జరిగే జిల్లా మహా సభను విజయవంతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు,ఈ యొక్క మహా సభలో జిల్లాలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల్ని గుర్తించి వాటి పరిష్కారానికి రాబోయే రోజుల్లో ఉద్యమాలు నిర్వహిస్తామని, అంతేకాకుండా పార్టీ పెరుగుదలకు కార్యాచరణ రూపొందించి, కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు ఈ యొక్క మహా సభకు జిల్లాలో ఉండే కార్మికులు, ఉద్యోగులు వ్యాపారస్తులు,రైతులు,సహాయ సహకారాలు అందించి, మహాసభను విజయవంతం చేయాలని కోరారు ఈ యొక్క కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గ్యానం వాసు , జిల్లా నాయకులు కుమ్మరి శ్రీను,వంకా.రాములు, మండల నాయకులు ఆదినారాయణ,చారి, మాణిక్యం, ప్రసాద్, బాబురావు, సత్యం, తదితరులు పాల్గొన్నారు

# జర్నలిస్టుపై దాడి చేసినవారిపై చర్యలకు ఆదేశించిన రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

**-దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్**
**-మాలమహానాడు స్టేట్ సెక్రటరీ జనరల్ బొల్లమల్ల నర్సింగ్ రావు**



**కుత్బుల్లాపూర్-తరంగాలు**
నిత్యం ప్రజల సమస్యలపై వార్తలు రాస్తూ ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉన్న జర్నలిస్టులపై దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, జర్నలిస్టులపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ చరవాణి ద్వారా రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యను కోరారు. ఈ సందర్భంగా శుక్రవారం ప్రభుత్వ భూ అక్రమణలపై వార్త కథనాలు రాసిన సినియర్ జర్నలిస్టు మద్దయ్యపై దాడి చెసిన నిందితులపై కఠిన చర్యలు తీసుకొవాలని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య డిసిపి, ఎసిపి లను ఆదేశించారు. జర్నలిస్టు మద్దయ్యపై జరిగిన దాడి విషయం దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్, దాడికి గురైన జర్నలిస్టు మద్దయ్య, మాలమహా నాడు సెక్రటరీ జనరల్ బొల్లమల్ల నర్సింగ్ రావు లు డిల్లీ పర్యటనలో వున్న రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యకు పొన్ లో వివరించారు. వెంటనే స్పందించిన చైర్మన్ బక్కి వెంకటయ్య పేట్ బషిరాబాద్ డిసిపి కోటిరెడ్డి, మేడ్చల్ ఎసిపి లకు పొన్ చెసి సంఘటన పై ఆరా తీసి నిందితులపై బిఎన్.ఎస్,ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల చట్టం కింద కేసు నమోదు చేసినందున విచారణను త్వరగా పూర్తి చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.వెంటనే స్పందించిన చైర్మన్ కు డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్, మాల మహానాడు స్టేట్ సెక్రటరీ జనరల్ బొల్లమల్ల నర్సింగ్ రావు, జర్నలిస్టు మద్దయ్య లు కృతజ్ఞతలు తెలిపారు.

**ఈ సందర్భంగా డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి శంకర్ మాట్లాడుతూ...**

సైబారబాద్ కమిషనరేట్ పరిధిలోని దుండిగల్ పోలీస్ స్టేషను పరిధిలో ప్రభుత్వ భూములను, చెరువును అక్రమించి వెంచర్ చేస్తున్న త్రిపుర ల్యాండ్ మార్క్ నిర్మాణ సంస్థ అక్రమాలు భూ కబ్జాలపై వార్తలు రాసిన జర్నలిస్టు మద్దయ్యపై పధకం ప్రకారం సాముహిక దాడిచేసిన దుండగులైన సుధాకర్ తదితరులను తక్షణమె అరెస్టు చేయాలన్నారు.బాచుపల్లి మండలం బౌరం పేటలోని డిపి పల్లి లోని సర్వే నెంబర్181, 282,184,187,188,199 లో ఎఫ్.టిఎల్ భూమిని అక్రమించి వెంచర్ నిర్మాణం చేస్తున్నారన్నారన్నారు. ఈ భూఅక్రమాలపై వరుస కథనాల రాయడంతో స్పందించిన తహసీల్దారు, నీటిపారుదల శాఖ అధికారుల విచారణకు వెళ్ళిన సమయంలో వార్త సేకరణకు ఇతర జర్నలిస్టు లతో కలిసి వెళ్ళిన జర్నలిస్టు మద్దయ్య పై ఒక్కసారిగా త్రిపుర ల్యాండ్ మార్క్ నిర్మాణ సంస్థ యండి సుధాకర్ అదేశాలతో పది మంది దుండగులు బాల్ రెడ్డి, భూపాల్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, చిన్నారెడ్డి, వెంకట్ తదితర దుండగుల ముఠా సాముహిక దాడి చెసి గాయపర్చారన్నారు. నిందితులపై దుండిగల్ పోలీసులు బిఎన్ ఎస్, ఎస్సీ, ఎస్టి అత్యచారాల నిరోధక చట్టం కింద కేసులు నమోదు చెసినందున పోలీసులు విచారణ పూర్తి చెసి నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు ప్రభుత్వ భూములు చెరువులను అక్రమణలపై రాష్ట్ర ప్రభుత్వం హైడ్రా కొరడా జులిపిస్తున్న నేపధ్యంలో ప్రజా శ్రేయస్సు ప్రభుత్వ భూములను కాపాడేందుకు వార్తలు రాసిన జర్నలిస్టు మద్దయ్యకు రక్షణ కల్పించాలన్నారు.

# రాష్ట్రస్థాయి పోటీలకు ముస్తాబవుతున్న కల్వల గ్రామం

**కేసముద్రం, నవంబర్ 22, (తరంగాలు)**
68 వ ఎస్ జి ఎఫ్ అండర్ 17 ఇయర్స్ బాల,బాలికల నెట్ బాల్ రాష్ట్రస్థాయి క్రీడా పోటీలు కల్వల గ్రామంలో జరగనున్నాయి.దీనికి సంబంధించిన ఏర్పాట్లు ముమ్మరంగా కొనసాగుతున్నాయి.ఈ నెల 23, 24,25 తేదీలలో జరగనున్న ఈ పోటీలు ఉమ్మడి పది జిల్లాల నుండి సుమారుగా 400 మంది క్రీడాకారులు పాల్గొననున్నారు.అండర్ 19 ఇయర్స్ గట్కా క్రీడలు మరియు అండర్ 17 ఇయర్స్ నెట్ బాల్ క్రీడా పోటీలు నిర్వహించనున్నారని నిర్వాహకులు తెలిపారు.కాగా క్రీడల ఏర్పాట్లను ప్రధానోపాధ్యాయులు బండారు నరేందర్,మరియు గ్రామ పెద్దలు,విద్యావంతులు ఏర్పాట్లను సమీక్షిస్తున్నారు.ఈ సందర్భంగా నరేందర్ మాట్లాడుతూ రాష్ట్రస్థాయి పోటీలను క్రీడాకారులకు



ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించడానికి పక్కా ప్రణాళికతో ఉండాలని నిర్వాహకులను కోరారు.ఈ పోటీలను విజయవంతం చేయడానికి గ్రామస్తులు కూడా సహకరించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,ఫిజికల్ డైరెక్టర్ కొప్పుల శంకర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కళ్లెం వీరారెడ్డి, ఆర్ ఏకాంబరం టి. సదానందము, పీ ఈ టి లు సిహెచ్ ఐలయ్య, విజయ్ చందర్ మరియు పాఠశాల ఉపాధ్యాయ బృందం, సి అర్ పి .ఉదయ్, గ్రామ పెద్దలు మరియు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# వేధింపులకు గురౌవుతున్న మహిళలు మౌనం వీడి షీటీంకు ఫిర్యాదు చేయండి

**- వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**

**వరంగల్ ప్రతినిధి,నవంబర్22(తరంగాలు)**
మహిళలు ఎక్కడైన లైంగిక వేధింపులకు గురౌవుతుంటే మౌనం పాటించకుండా ధైర్యంగా షీ టీంకు ఫిర్యాదు చేయాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మహిళలు,విధ్యార్థునులకు పిలుపునిచ్చారు.వివిధ ప్రదేశాల్లో మహిళలు ఏవిధమైన లైంగిక వేధింపులకు గురౌవుతున్నారు.తక్షణమే సదరు బాధిత మహిళలు స్పందించాల్సిన తీరుపై మహిళలకు అవగాహన కల్పించేందుకుగాను తెలంగాణ మహిళ రక్షణ విభాగం నూతనంగా రూపొందించిన వాల్‌పోస్టర్లను వరంగల్ పోలీస్ కమిషనర్ శుక్రవారం అవిష్కరించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ మహిళలు,బాలికల రక్షణకై ప్రత్యేక



చర్యలు తీసుకోవడం జరుగుతోంది.అలాగే మహిళలపై లైంగిక దాడులకు పాల్పడిన పట్లకూడా పోలీసులు కఠినంగా వ్యవహరిస్తోంది.ప్రధానంగా మహిళలు,బాలికలు, అపరిచిత వ్యక్తులతో అప్రమత్తంగా వుండాలని, మీ వ్యక్తిగత సమాచారాన్ని వారితో పంచుకోవద్దని, ముఖ్యంగా సామాజిక మాద్యమాల్లో పరిచమయయ్యే వ్యక్తులతో మరింత అప్రమత్తం వుండాలని,మహిళలు తాము పనిచేసే ప్రదేశాల్లోగాని, మరేక్కడైన లైంగిక వేధింపులకు గురౌవుతున్న, అలాగే ర్యాగింగ్ ముగుగులో విద్యార్థునులు సైతం వేధింపులకు గురౌవుతున్న మహిళలు,విధ్యార్థునులు, బాలికలు మౌనంతో వుండిపోకుండా,ధైర్యంగా స్థానిక షీ టీం బృందాన్ని సంప్రదించాలని,మహిళల భద్రత కోసమే షీ టీం లేదా డయల్ 100 సమాచారం ఇవ్వాలిందిగా పోలీస్ కమిషనర్ మహిళలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమములో పరిపాలన విభాగం అదనపు డిసిపి రవి,స్పెషల్ బ్రాంచ్ ఏసిపి జితేందర్ రెడ్డి,వరంగల్ షీ టీం ఇన్స్‌స్పెక్టర్ సుజాతతో పాటు షీ టీం సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

# చిన్నారిని ఆశీర్వదించిన

**-టీపీసీసీ సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి**

**నర్సంపేట ఆర్సీ,నవంబర్ 22(తరంగాలు):**
నెక్కొండ మండలం సూరిపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుడు బోళ్ల ఎల్లయ్య కుమార్తె సారీ ఫంక్షన్ కు పిసీసీ సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో



మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, నెక్కొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి,బొమ్మెర బోయిన రమేష్, మాజీ సొసైటీ చైర్మన్ మాదాటీ శ్రీనివాస్, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు మందుల కవిరాజ్, బోల్ల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# కొమిరెల్లి మల్లన్న సాగర్ రిజర్వాయర్ నుంచి ఆలేరు భువనగిరి సెగ్మెంట్ పైప్ లైన్ నిర్మాణం కోసం శంకుస్థాపన కార్యక్రమం






- ముఖ్య అతిథులుగా పాల్గొన్న మంత్రులు



**ఆలేరు ఆర్సీ,నవంబరు 22 (తరంగాలు) :** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరి గుట్ట పట్టణంలో జరిగిన 210 కోట్లతో కొమురవెల్లి మల్లన్న సాగర్ రిజర్వాయర్ నుండి హెచ్ యం డబ్ల్యూ యస్ సెగ్మెంట్ ( ఆలేరు భువనగిరి సెగ్మెంట్ )సంబంధించి పైప్ లైన్ నిర్మాణం కోసం శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్యఅతిధిలుగా పాల్గొన్న నల్గొండ జిల్లా ఇంచార్జి మంత్రి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, పంచాయతీరాజ్ మరియు గ్రామీణభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క, రోడ్లు భవనాలు మరియు సినిమాటోగ్రాఫి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ప్రభుత్వ విఫ్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో భువనగిరి మున్సిపల్ చైర్మన్ పోతం శెట్టి వెంకటేశ్వర్లు,యాదగిరి గుట్ట మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు, గంధాలయ చైర్మన్, జిల్లా కలెక్టర్ హనుమంత రావు,డిసిపి రాజేష్ చంద్ర, జిల్లా అధికారులు, జిల్లా ముఖ్య నాయకులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## కుటుంబ సమేతంగా శ్రీశైల స్వామిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్



**ఆలేరు ఆర్సీ,నవంబరు 22(తరంగాలు) :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ కుటుంబ సమేతంగా శుక్రవారం రోజున శ్రీశైలంలోని భ్రమరాంబిక మల్లిఖార్జున స్వామిని దర్శించుకున్నారు.ఈసందర్భంగా వారు పత్రికలకు విడుదల చేసిన ప్రకటనలో తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖఃసంతోషాలతో ఉండాలని భ్రమరాంబిక మల్లిఖార్జున స్వామి వారిని కోరుకుంటున్నట్లు తెలిపారు.

## ప్రముఖ వైద్యులు వేము గంగరాజు సేవలు అభినందనీయం

**-సత్తుపల్లి ఆర్ టీ సీ మహిళా డియం రాజ్యలక్ష్మి**




**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** కల్లూరు మండల పరిధి పెద్దకోరుకొండి గ్రామంలో దివ్యాంగులందరికీ ఉచితంగా బస్సు పాసులను ప్రతి సంవత్సరం అందజేస్తున్న ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రముఖ వైద్యులు గంగరాజు సేవలు అభినందనీయమని సత్తుపల్లి డిపో మేనేజర్ యు రాజ్యలక్ష్మి హర్షం వ్యక్తం చేశారు శుక్రవారం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద వైద్యులు గంగరాజు మాతృమూర్తులు అయినటువంటి మాజీ సర్పంచ్ వేము రత్తమ్మ ఇస్సాకుల ఆధ్వర్యంలో వేము గంగ రాజు ఆర్థిక సహాయంతో అర్హులైన దివ్యాంగులకు ఉచితంగా ఆర్టీసీ బస్ పాసులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైద్యులుగా ఒక వైపున ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ప్రతీ రోగికి తన వంతు ప్రాణం పోస్తూ, మరో వైపు తన సొంత గ్రామంలో ప్రజలకు సేవలందిందంలో మంచి ముద్ర వేసుకున్న మన అందరి వారు అయినటు వంటి వేము గంగరాజు .ఇటువంటి వైదులు ప్రస్తుతం మన అందరి హృదయాల్లో నిలిచిన మహా నీయులు మన ఆత్మీయులు మన కుటుంబంలో పెద్ద కుమారులు గంగరాజు అని ముమ్మాటికీ చెప్పక తప్పదు.అర్హులైన దివ్యాంగులందరూ బస్సు పాసులతో పల్లె వెలుగు ఎక్స్ప్రెస్ డీలక్స్ బస్సులలో 50% రాయితీతో ప్రయాణించ వచ్చునని ఆమె అన్నారు. గత నాలుగు సంవత్సరాలుగా గ్రామంలో అర్హులైన దివ్యాంగులందరికీ తన సొంత ఖర్చులతో బస్ పాసులను అందజేస్తున్న డాక్టర్ వేము గంగరాజు ని ఈ సందర్భంగా ఆమె అభినందించారు.పెద్ద కోరుకొండ గ్రామంలో అర్హులైన దివ్యాంగులు అందరూ గ్రామపంచాయతీ కార్యాలయానికి వచ్చి ఆర్టీసీ వారు అందించే 50% రాయితీతో కూడిన బస్సు పాసులను ఉచితంగా తీసుకుని వెళ్లారు.దివ్యాంగుల అందరికీ ఈ సందర్భంగా దాత అయిన వేము గంగరాజు కి వారి తల్లిదండ్రులు మాజీ సర్పంచ్ వేము రత్తమ్మ ఇస్సాకు లకు కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వేము రత్తమ్మ ఇస్సాకులు కుటుంబం లో ఉన్న ప్రతీ ఒక్కరికీ పేరు పేరున గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో విలేజ్ బస్ ఆఫీసర్ కిన్నెర ఆనందరావు, కంచి సాంసన్, దివ్యాంగుల గ్రామ అధ్యక్షులు వేమిరెడ్డి జానారెడ్డి, వడ్రానపు హరికృష్ణ, బెజవాడ నరసింహ,వేము మరియదాసు, బెజవాడ అలివేలు ,గ్రామ ప్రజలు అదిక సంఖ్యలో పాల్గొన్నారు.తదితరులు పాల్గొన్నారు.

## దొంతి అవియుక్త్ రెడ్డి కి స్వాగతం పలికిన యూత్ కాంగ్రెస్ నాయకులు



**నర్సంపేట ఆర్సీ,నవంబర్ 22(తరంగాలు):** నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తనయుడు,యంగ్ అండ్ డైనమిక్ లీడర్ దొంతి అవియుక్త్ రెడ్డి ఉన్నత చదువుల నిమిత్తం అమెరికా వెళ్లి తిరిగి శుక్రవారం స్వదేశానికి విచ్చేసిన సందర్భంగా హైదరాబాదులోని రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ లో ప్రముఖ వ్యాపారవేత్త నవీన్,నల్లబెల్లి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పురుషోత్తం సురేష్,రుద్రగూడెం మాజీ ఉపసర్పంచ్ బైకని శివకోటి,యూత్ కాంగ్రెస్ నాయకులు కదురు కార్తీక్ స్వాగతం పలికారు.

# ఘనంగా గుర్రం యాదగిరి రెడ్డి వర్ధంతి



**ఆలేరు ఆర్సీ, నవంబరు 22(తరంగాలు) :** యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండల కేంద్రంలో సిపిఐ ఆధ్వర్యంలో గుర్రం యాదగిరి రెడ్డి నాలుగో వర్ధంతి సందర్భంగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బొలగాని సత్యనారాయణ హాజరై గుర్రం యాదగిరి రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ నిజాం నవాబు పరిపాలనపై తిరుగుబాటు జెండా ఎగరవేశారని విశాల్ మాట తూటలతో అగ్నిజ్వాలలై ఎగిసిపడిన యుద్ధ కిరీటం గుర్రం యాదగిరి రెడ్డి అని అట్లాస్ సైకిల్ నుంచి ఆరంభమైన ఆయన జీవితం అసెంబ్లీ మెట్ల దాకా కొనసాగింది అని నిజాయితీకి నిలువుట అర్థమై జనాలా మధ్యలో జననాయకుడిగా అయ్యారు గుర్రం.ఎరుపుతోనే మెరుపు ఉంది పోరాడే సాహస సమరశక్తి ఉంది అని గుర్రం భాషించే వాడు. గమనం గమ్యం ఘర్షణ కిరణాలను అధిగమించి నిజాంపై నిప్పులు చెరిగి కాసిం రజిని దుర్మార్గ పాలనను ఎదిరించి ఎర్రని జెండా ఎగరవేశారు సుద్దాల యుద్ధయోధుడు గుర్రం యాదగిరి రెడ్డి ప్రజలల్లో అగ్నికేరటమై నిలిచాడు. ప్రజల మధ్యనే ఉంటూ వారి కష్టాసుఖాలను గమన్నిస్తూ ఆదర్శంగా జీవనాన్ని గడుపుతూ ఎలాంటి ఆస్తులు పాస్తులు సంపాదించుకోకుండా నేటి తరానికి మార్గదర్శిగా నిలిచారు. 13వ ఏటా తెలంగాణ సాయుధ పోరాట ఆకర్షితుడై బాల సంఘంలో చేరారు. 75 ఏళ్ల పాటు కమ్యూనిస్టు పార్టీలో వివిధ పదవులు పోషించారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అప్పటి రామన్నపేట అసెంబ్లీ నియోజకవర్గం నుంచి వరుసగా మూడుసార్లు తెలుగు దేశం పార్టీ మిత్రపక్షంగా మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు యాదగిరి రెడ్డి. నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎంతగానో కృషి చేశారు. నియోజకవర్గం పరిధిలో సాగు,తాగునీరు విద్యుత్, గ్రామీణ రహదారులు వంటి అభివృద్ధికి కార్యక్రమాలు చేసి ప్రజాదారణ పొందాడు. రాష్ట్రంలో పత్తి రైతుల కొరకు అనేక పోరాటాలు ఉద్యమాలు నిర్మించి రాష్ట్రంలోనే పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని అప్పటి ప్రభుత్వం పై ఒత్తిడి తేవడానికి ప్రయత్నం చేశారు. అప్పట్లోనే 1952 సంవత్సరములో స్థానికుడైన జాలిగామ శేషగిరిరావుపై జాకీర్దారుపై పోరాటాలు చేసి ఆనాడే 560 ఎకరాల భూమిని పంపిణీ చేసిన ఘనత గుర్రం యాదగిరి రెడ్డికి దక్కింది. స్వగ్రామంలో సుద్దాలలో పశువుల కొరకు వైద్యము చేసేందుకు వైద్యశాలను,విద్యుత్ సబ్ స్టేషన్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ప్రాథమిక ఉన్నత పాఠశాల ఏర్పాటు కు పాటుపడ్డాడు. మోత్కూర్ బికేరు వాగుపై వంతెన అమలు కొరకు అనేక పోరాటాలు ఉద్యమాలు నిర్వహించినారు. మూసినదిపై వంతెన నిర్మాణము ఈయన హయాంలోనే నిర్మించడం జరిగింది. నియోజకవర్గం పరిధిలో అనేక గ్రామాలలో పేదలకు సొంత ఇల్లు నిర్మాణం రహదారుల నిర్మాణం చెరువులను విద్యాసంస్థలను అభివృద్ధి చేశారు. ఆయన చివరి రక్తపు బొట్టు ఉన్నంతవరకు ఈ నియోజకవర్గంలో కమ్యూనిస్టు పార్టీ అభివృద్ధి కొరకు ప్రజా సంఘాల అభివృద్ధి కొరకు నిత్యం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తూనే ఉండేవాడు.వారు 22/11/2020 తేదీన తుది శ్వాస విడిచారు. ఆయన నిస్వార్థ సేవకుడు ప్రజానాయకుడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఐ మండల పార్టీ కార్యదర్శి గాదె గాని మాణిక్యం, సహాయ కార్యదర్శి ఆలేటి బాలరాజు, సీనియర్ నాయకులు బీరకాయల మల్లేష్, జీలకపల్లి గణేష్, బీరకాయల మధు, మారబోయిన దేవరాజు, మారబోయిన బాల నర్సయ్య, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి పరామర్శ,ఆర్థిక సహాయం





**రాయపర్తి,నవంబర్ 22(తరంగాలు)** రాయపర్తి మండలం పెరికేడు గ్రామానికి చెందిన గాయి సమ్మక్క , కంచర్ల రవీందర్,దూరిశెట్టి పెద్ద మల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు.రాష్ట్ర మాజీ మంత్రి, పాలకుర్తి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ అధినేత,బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి భాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం ఒక్కొక్క కుటుంబానికి 50కేజీ ల బియ్యం,ఆయిల్ క్యాన్ చొప్పున బాధిత కుటుంబాలకు అందజేసి పరుపాటి శ్రీనివాస్ రెడ్డి అండగా నిలిచారు.ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,మండల పార్టీ ముఖ్య నాయకులు ఎలామంచ శ్రీనివాస్ రెడ్డి,లేతకుల మధుకర్ రెడ్డి,లేతకుల సుధాకర్ రెడ్డి,సంధి దేవేందర్ రెడ్డి,స్థానిక పార్టీ ముఖ్య నాయకులు బొమ్మేర వీరాస్వామి,చిన్నల రాజబాబు,ఆకుల సమ్మయ్య, భాషబోయిన సుధాకర్,ఎండీ అంజాద్ పాషా,గజవెల్లి ప్రసాద్, గాదె రవీందర్ రెడ్డి, కోలా సంపత్, ఎల్లస్వామి,యూసఫ్ తదితరులు పాల్గొన్నారు.



తరంగాలు
Tharangalu Daily News Paper

# సిపిఎం జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

**-సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు**




**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**
డిసెంబర్ 15,16,17 తేదీల్లో చౌటుప్పల్ లో జరుగు సిపిఎం జిల్లా మూడవ మహాసభలను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు, జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్యలు పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలోని సిపిఎంకార్యాలయంలో జరిగిన సిపిఎం మండల కమిటీ సమావేశానికి ముఖ్యఅతిధులుగా హాజరై వారు మాట్లాడుతూ డిసెంబర్ 15,16,17 తేదీల్లో సిపిఎం మూడవ జిల్లా మహాసభలను చౌటుప్పల్ పట్టణంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.డిసెంబర్ 15 వ తేదీ రోజు 10,000 మందితో భారీ బహిరంగ సభను నిర్వహిస్తున్నామని, ఈ బహిరంగ సభకు సిపిఎం జాతీయ, రాష్ట్ర నాయకత్వం హాజరవుతారని తెలిపారు.ఈ మహాసభల జయప్రదం కోరుతూ ఈనెల 15 నుండి డిసెంబర్ 5 వ తేదీ వరకు ఇంటింటి సిపిఎంను జిల్లా వ్యాప్తంగా నిర్వహించడం జరుగుతుందని,ఈ మహాసభల జయప్రదానికి ప్రజలందరూ ఆర్థిక సహకారాలు అందించి విజయవంతం చేయాలని కోరారు. డిసెంబర్ 8 వ తేదీన మండల వ్యాప్తంగా సిపిఎం బైక్ ర్యాలీ చేపట్టడం జరుగుతుందని పార్టీ కార్యకర్తలు ఈ ర్యాలీలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో వైఫల్యం చెందయన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం మూసీ ప్రక్షాళనను కేవలం హైదరాబాద్ కు పరిమితం చేయకుండా జిల్లాలోని 4 కేంద్రాల్లో ఎస్ టి పి ప్లాంట్స్ ను ఏర్పాటు చేయాలని ఈ ప్రాంత ప్రజల ఇబ్బందులను పరిష్కారం చేయాలని డిమాండ్ చేసారు. గత ప్రభుత్వం లాగా రాష్ట్రంలో నేటి కాంగ్రెస్ ప్రభుత్వం నియంతృత్వ ధోరణితో వ్యవహరించకూడదన్నారు. సంక్షేమ పథకాల్లో పారదర్శకతను పాటించాలని డిమాండ్ చేశారు, రాష్ట్ర ప్రభుత్వం నియంతృత్వంతో వ్యవహరిస్తే గత ప్రభుత్వానికి పట్టినగతి పట్టక తప్పదని హెచ్చరించారు. మహాసభల్లో జిల్లా వ్యాప్తంగా ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై భవిష్యత్ పోరాట కర్తవ్యాలను రూపొందిస్తామన్నారు. ఈ సమావేశంకు తుర్కపల్లి సురేందర్ అధ్యక్షత వహించగా సమావేశంలో మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, మండల కార్యదర్శివర్గ సభ్యులు మెరుగు వెంకటేశం, కూర శ్రీనివాస్,వాకిటి వెంకటరెడ్డి,కందాడి సత్తిరెడ్డి, మండల కమిటీ సభ్యులు మొగిలిపాక గోపాల్, చీర్క శ్రీశైలం రెడ్డి,కొండే కిష్టయ్య,దుబ్బ లింగం,కవిడే సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# తుర్కపల్లి మండలంలోని ప్రతి గ్రామానికి, ఇంటింటికీ త్రాగు నీరు అందించేందుకు కృషి


**-ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకి ప్రత్యేక కృతజ్ఞతలు**

**-తెలిపిన తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు**



**ఆలేరు ఆర్సీ, నవంబరు 22 (తరంగాలు) :**
యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిగుట్ట పట్టణంలో గల హెలిప్యాడ్ వద్ద ఆలేరు నియోజక వర్గాన్ని తాగునీటి కష్టాల నుండి ప్రజలకు విముక్తి కల్పించడం కోసం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి సౌజన్యంతో రూ” 210 కోట్ల నిధులతో ఏర్పాటు చేసిన మిషన్ భగీరథ పైప్ లైన్ పనులకు శంకుస్థాపన కార్యక్రమానికి ఉమ్మడి నల్లగొండ ఇంచార్జ్ మంత్రి,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ,సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పంచాయితీ రాజ్ శాఖ మంత్రి ధనసరి సితక్క ,భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి ,ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనీల్ కుమార్ రెడ్డిలు ప్రారంభించిన కార్యక్రమంలో పాల్గొని ఆలేరు నియోజకవర్గంతో పాటు తుర్కపల్లి మండలానికి ఇంటింటికీ మంచి నీటిని అందించేందుకు ప్రత్యేక చొరవ చూపిన ఐలయ్యకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఐనాల చైతన్య మహేందర్ రెడ్డి మరియు తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల వెంకటేష్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు భూక్యా రాజారాం నాయక్,తాజా మాజీ ఎంపీటీసీ సభ్యులు ధనావత్ మోహన్ బాబు నాయక్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, జేరిపోతుల చంద్రయ్య,కోట కరుణాకర్, సునీల్, తదితరులు పాల్గొన్నారు.

# ట్రాన్స్ జెండర్ లు ఆత్మ గౌరవంతో జీవించేందుకు సంపూర్ణ సహకారం





**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**-ట్రాన్స్ జెండర్ లు స్వయం సహాయక సంఘాలను ఏర్పాటు చేసుకోవాలి**

**-ఖమ్మం కార్పోరేషన్ పరిధిలో 2 చోట్ల ట్రాన్స్ జెండర్ లచే స్త్రీ టీ స్టాల్ ఏర్పాటు**

**-ట్రాన్స్ జెండర్ లతో సమావేశమైన జిల్లా కలెక్టర్**

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
ట్రాన్స్ జెండర్ లు ఆత్మగౌరవంతో జీవించేందుకు సంపూర్ణ సహకారం అందిస్తామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.శుక్రవారం జిల్లా కలెక్టర్,కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా.పి.శ్రీజ తో కలిసి ట్రాన్స్ జెండర్ లతో సమావేశమయ్యారు.ట్రాన్స్ జెండర్ లకు ఆధార్ కార్డు జారీ,పేరు మార్పు విధానం,అర్హులైన వారికి రేషన్ కార్డులు,పెన్షన్,నూతన ఎస్.హెచ్.జి.ల ఏర్పాటు తదితర అంశాలపై చర్చించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... ట్రాన్స్ జెండర్ ల సంక్షేమానికి చర్యలు చేపడతామని అన్నారు.ఆధార్ కార్డులు లేనివారికి ఆధార్ కార్డుల జారీకి చర్యలు తీసుకోవాలని అన్నారు.పేరు మార్చుకోవాలనుకుంటే చేయాల్సిన చర్యలపై అవగాహన కల్పించాలన్నారు. రేషన్ కార్డు కోసం ట్రాన్స్ జెండర్ లు దరఖాస్తు చేసుకోవాలని,ప్రభుత్వ మార్గదర్శకాలు ప్రకారం నూతన రేషన్ కార్డులు మంజూరు సమయంలో అర్హులైన వారికి రేషన్ కార్డులు అందిస్తామని కలెక్టర్ తెలిపారు.ట్రాన్స్ జెండర్లకు ప్రత్యేకంగా ప్రభుత్వం నుండి ఎటువంటి పెన్షన్ పథకం లేదని,ఒంటరి మహిళల కోట క్రింద పెన్షన్ మంజూరుకు దరఖాస్తులు సమర్పిస్తే, మంజూరుకు చర్యలు చేపట్టనున్నట్లు కలెక్టర్ తెలిపారు.స్వశక్తి మహిళా సంఘాల తరహాలో ట్రాన్స్ జెండర్లు సంఘాలుగా ఏర్పాటయితే వ్యాపార యూనిట్ల ఏర్పాటుకు రుణాలు అందిస్తామని అన్నారు. ఖమ్మం నగర పరిధిలో 13 చోట్ల స్త్రీ టీ లను ఏర్పాటు చేయనున్నట్లు,వీటిలో 2 చోట్ల ట్రాన్స్ జెండర్ లకు అవకాశం కల్పిస్తామని, మరో నాలుగు ఇతర వ్యాపార యూనిట్ల ఏర్పాటుకు సహకారం అందిస్తామని, ట్రాన్స్ జెండర్ లు చర్చించుకుని,ఎటువంటి వ్యాపారం ప్రారంభించాలో ఆలోచించుకోవాలని కలెక్టర్ సూచించారు. ట్రాన్స్ జెండర్లకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరుకు కృషి చేయనున్నట్లు కలెక్టర్ అన్నారు.ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి,డిఆర్డీవో ఎస్.సన్యాసయ్య,డిఆర్వో ఎం. రాజేశ్వరి,అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి,రావుల హరీష్ రెడ్డి



**నర్సంపేట ఆర్సీ, నవంబర్ 22(తరంగాలు):**
నెక్కొండ మండలం పెద్దకోత్వంలో మైత్రి మహిళా సంఘం ఆధ్వర్యంలో పెద్ద కొర్పోల్ లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి,నెక్కొండ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి ముఖ్య రైతులుగా హాజరై ప్రారంభించారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బక్కి అశోక్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్,నెక్కొండ మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుసుమ చెన్నకేశవులు,నెక్కొండ ఏ ఓ నాగరాజు ఏపీఎం శ్రీనివాస్ పెద్దకొర్పోల్ ఎంపీటీసీ కర్ర సుకన్య - చెన్నారెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాదావత్ భీమన్న,సీనియర్ నాయకుడు బొడ్డుపల్లి యాదగిరి,మాజీ సర్పంచ్ కుమారస్వామి,పడాల రవి, జమడ్ల రాములు,కోరే యాదగిరి,బొడ్డుపల్లి రాజేందర్,రాజు,మహిళా సంఘం అధ్యక్షురాలు,సి ఎ లు మాహిళా సంఘ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# షాపు ముందు వాహనాలు నిలిపితే సిటీ పోలీస్ యాక్టివ్ కింద షాప్ యజమానిపై కేస్

**-మధుర సిటీ పోలీస్ ఎస్సై ఎన్ సంధ్య**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
మధిర పట్టణ ప్రజలకు మధిర పోలీసు వారు హెచ్చరిక చేశారు.షాప్ ల ముందు వాహనాలు నిలిపి ప్రజల రాకపోకలకు అంతరాయం కలిగిస్తే షాప్ యజమానులపై సిటీ పోలీస్ ఆక్ట్ కింద కేసులు నమోదు చేయడం జరుగుతుందని మధిర టౌన్ ఎస్ఐ.ఎన్ సంధ్య అన్నారు. మధిరలో శుక్రవారం షాపులు ముందు తనిఖీ చేస్తూ ఎస్సై షాపు వాళ్లను పిలిచి షాప్ ముందు వాహనాలు నిలిపితే షాపు యజమానిపై తప్పకుండా సిటీ పోలీస్ యాక్ట్ కింద కేసు నమోదు చేస్తావని హెచ్చరించారు. ఇది మొదలుకొని షాప్ ముందు వాహనాలు నిలబడకుండా చూసుకునే బాధ్యత షాపు యజమానిదే అన్నారు.

# మున్సిపల్ కమీషనర్ ను కలిసిన బిఆర్ఎస్ పట్టణ నాయకులు



**వర్దన్నపేట,22నవంబర్,(తరంగాలు):**
నూతన మున్సిపల్ కమిషనర్ సుదీర్ కుమార్ ను వర్దన్నపేట బిఆర్ఎస్ నాయకులు కలిశారు.ఇటీవల బదిలీ పై వర్దన్నపేట పురపాలక సంఘం నూతన కమీషనర్ గా బాధ్యతలు చేపట్టిన సుదీర్ కుమార్ ను బిఆర్ఎస్ బిఆర్ఎస్ వర్దన్నపేట పట్టణ ప్రధాన కార్యదర్శి కొండేటి శ్రీనివాస్ తో కలిసి బిఆర్ఎస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి,శాలువా కప్పి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఐత ఎల్లయ్య,3వ వార్డు అధ్యక్షులు కొండేటి. సుధాకర్,నాయకులు కొండేటి రమేష్,బాల్య రమేష్,కొండేటి రాజు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విజయాలు వివరించేందుకు కళాయాత్ర



**చెన్నారావుపేట,నవంబర్ 22(తరంగాలు):** ప్రజా పాలన ఏడాది పూర్తి చేసుకుంటున్న సందర్భంగా ప్రభుత్వ విజయాలు ప్రజలకు వివరించేందుకు ప్రజాపాలన విజయోత్సవ కళాయాత్ర శుక్రవారం చెన్నారావుపేట మండల కేంద్రానికి చేరుకుంది.చెన్నారావుపేట, ఖాదర్పేట్ గ్రామాలలో,సమాచార పౌర సంబంధాల శాఖ, సాంస్కృతిక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 19వ తేదీ నుండి డిసెంబర్ 7వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు తెలంగాణ సాంస్కృతిక సారథి నర్సంపేట టీం లీడర్ నెల్లూట్ల సుమన్ తెలిపారు.ఈ సందర్భంగా నెల్లుట్ల సుమన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై గ్రామ, మున్సిపల్ వార్డుల్లో విస్తృతంగా టీఎస్సెస్ కళాకారులు తమ ఆటా... పాటలు, నాటికలు ద్వారా అవగాహన కల్పించడం ఈ కళా యాత్ర ప్రధాన లక్ష్యమని తెలిపారు.ప్రతి రోజు మూడు గ్రామాల్లో ఆటపాటలు,నాటిక ప్రదర్శనలు నిర్వహిస్తున్నామని అన్నారు. ప్రజలను ఆకర్షించేలా ప్రదర్శనల ప్రణాళిక రూపొందించుకున్నామని, ప్రణాళికల ప్రకారం కళాయాత్ర కొనసాగుతుందన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ మీద వంట గ్యాస్ ను, అందించడం జరుగుతుందని,మహిళలు ఆర్టీసీ బస్సులలో ఆధార్ కార్డు చూయించి ఉచితంగా ప్రయాణం చేసేటటువంటి సౌలతి కల్పించిందని,రైతన్నలకు ముఖ్యంగా రెండు లక్షల రుణమాఫీ చేసి రంది పడే రైతుల కళ్ళల్లో ఆనందాలు నింపిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్నదాతలకు అండదండగా నిలిచిందని అన్నారు.ఐకేపీ సెంటర్ ల ద్వారా వడ్లు కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి సన్న వడ్లకు అదనంగా 500లు బోనసిస్తూ గిట్టుబాటు ధరకే ప్రభుత్వం వడ్ల ను కొంటుందని అన్నారు. స్కిల్ డెవలప్మెంట్ యూనివర్సిటీ, నిరుద్యోగులకు 50 వేల ఉద్యోగాలు భర్తీ చేసి, నిరుద్యోగులు బతుకుల్లో చిరువెలుగులు నింపింది అని అన్నారు. కావున ప్రజలంతా కూడా తెలంగాణ ప్రభుత్వం ఇచ్చేటుటువంటి సంక్షేమ పథకాలను అర్హులైన వాళ్ళు లబ్ది పొంది ప్రయోజకులు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారధి నర్సంపేట టీం లీడర్ నెల్లుట్ల సుమన్ కళాకారులు యోచన, తాళ్ల సునీల్, పడిదం రాజేందర్, గాదెపాక బాబు , బరిగల రవీందర్, తాళ్ల పెళ్లి అశోక్ మరియు మహిళా సంఘాలు, గ్రామ ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సౌరం ప్రభాకర్ జన్మదిన వేడుకలు

**-శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు**



**వరంగల్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 22,(తరంగాలు)** నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని వర్ధన్నపేట నియోజకవర్గం 14 డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఉప సర్పంచ్ కాంటెస్ట్ అభ్యర్థి సౌరం బుచ్చమ్మ,సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు భర్త (సౌరం ప్రభాకర్)55వ జన్మదిన వేడుకల సందర్భంగా ఏనుమాముల గ్రామంలో ఘనంగా వేడుకలు వేడుకలు జరిగాయి.ఈ సందర్భంగా సౌరం బుచ్చమ్మ,భర్త ప్రభాకర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం 14వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో జరుపుకోవడం చాలా సంతోషకరమని అన్నారు.అనంతరం కూతురు మమతతో కేక్ కట్ చేసి శాలువాతో సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో 14 డివిజన్ కార్పొరేటర్ తూర్పాటి సులోచన సారయ్య,డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్,మాజీ సోషల్ మీడియా రాష్ట్ర కోఆర్డినేటర్ అడుప మహేష్,కృతజ్ఞతలు తెలిపారు.ద

# టీఆర్ఆర్ ఆసుపత్రిని సందర్శించిన...

**-ఎంపీ వద్దిరాజు రవిచంద్ర,మాజీ మంత్రులు తన్నీరు హరీష్ రావు ,గంగుల కమలాకర్**



**ఖమ్మం ప్రతినిధి,నవంబర్22(తరంగాలు):** రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర,మాజీ మంత్రులు తన్నీరు హరీష్ రావు,గంగుల కమలాకర్ తదితర ప్రముఖులతో కలిసి ఖమ్మం నగరంలోని వైరా రోడ్డులో ఇటీవల ప్రారంభమైన టీఆర్ఆర్ ఆర్థో,యాక్సిడెంట్ కేర్ యూనిట్ ను శుక్రవారం సందర్శించారు.ఈ సందర్భంగా ఆస్పత్రిని నెలకొల్పిన డాక్టర్ తోట లక్ష్మణ్ కుమార్, తోట రమేష్,వారి తల్లిదండ్రులు రామారావు,గోవిందమ్మలకు హరీష్ రావు, కమలాకర్, రవిచంద్రలు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.డాక్టర్ లక్ష్మణ్ కుమార్ అతిథులు హరీష్ రావు, కమలాకర్, రవిచంద్రలకు పుష్పగుచ్చాలు అందజేసి,శాలువాలతో సత్కరించి వారి ఆశీస్సులు అందుకున్నారు.

# పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలను విడుదల చేయాలి

**-ఏ.ఐ.ఎస్.బి, రాష్ట్ర కన్వీనర్ హకీమ్ నవీద్.**




**వరంగల్ ప్రతినిధి,నవంబర్22(తరంగాలు)** రాష్ట్రం వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న రూ.8500 కోట్ల ఫీజు రియంబర్స్మెంట్,స్కాలర్షిప్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని ఏ.ఐ.ఎస్.బి,రాష్ట్ర కన్వీనర్ హకీమ్ నవీద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారం అఖిల భారత విద్యార్థి బ్లాక్ ఏ.ఐ.ఎస్.బి ఆధ్వర్యంలో రంగసాయిపేట జంక్షన్ లో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఏ.ఐ.ఎస్.బి రాష్ట్ర కన్వీనర్ హకీమ్ నవీద్ మాట్లాడుతూ విద్యారంగ సమస్యలు పరిష్కరిస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చి అధికారంలో వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో వైఫల్యం చెందిందని ఆయన ఆరోపించారు.గత కొన్ని ఏళ్లుగా రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్లో ఉన్నటువంటి స్కాలర్షిప్ బకాయిలను ప్రభుత్వం విడుదల చెయ్యకపోవడం వలన పేద, మధ్య తరగతి విద్యార్థుల భవిష్యత్తు కష్టతరంగా మారిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.మరో పక్కన డిగ్రీ విద్యార్థులకు సెమిస్టర్ పరీక్షలు ప్రారంభమవుతున్న తరుణంలో రాష్ట్ర ప్రభుత్వం ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయకపోవడం వలన ప్రైవేట్ డిగ్రీ కళాశాల యాజమాన్యాలు కళాశాలలను మూసివేసి నిరవధిక సమ్మెకు పిలుపునిచ్చిన సందర్భంలో విద్యార్థుల భవిష్యత్తు ప్రశాంతంగా మారిందని ఆయన అన్నారు.తక్షణమే కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంలో విద్యార్థులకు ఇచ్చిన హామీ మేరకు కట్టుబడి పెండింగ్లో ఉన్నటువంటి స్కాలర్షిప్ మరియు రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.లేని పక్షంలో ఉద్యమాలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏ.ఐ.ఎస్.బి ఉమ్మడి జిల్లా కన్వీనర్ రోహిత్,నగర నాయకులు సోహాన్,ఇర్ఫాన్ , రాజు,సుమన్,నవీన్ మోహన్ , ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# వాతావరణ మార్పు నేపథ్యంలో పిల్లల ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలి

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**-హాస్టల్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి**
**-జలగంనగర్ లోని మైనారిటీ రెసిడెన్షియల్ ఎడ్యుకేషన్ సొసైటీని (బాలుర) తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** వాతావరణ పరిస్థితిలో వస్తున్న మార్పు నేపథ్యంలో హాస్టల్ లలో చదివే పిల్లల ఆరోగ్యం పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆదేశించారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ జలగంనగర్ లోని మైనారిటీ రెసిడెన్షియల్ ఎడ్యుకేషన్ సొసైటీని (బాలురు) తనిఖీ చేశారు.విద్యాలయ ఆవరణ,లోపల పరిశీలించిన కలెక్టర్ విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు, విద్యాలయంలో తరగతుల నిర్వహణ,పాఠ్య పుస్తకాలు అందించారా,విద్యార్థులకు అందిస్తున్న భోజనం,త్రాగునీరు వంటి వివరాలను అడిగి తెలుసుకున్నారు.విద్యార్థులకు అందిస్తున్న ఆహారం రుచిగా,శుభ్రంగా ఉంటుందా,కోడి గుడ్డు,పండ్లు వంటి పౌష్టికాహారం అందిస్తున్నారా వంటి వివరాలను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం విద్యాలయంలోని టాయిలెట్స్, హాస్టల్ ప్రాంగణం,వంట చేసే ప్రాంతం, డార్మెంటరీ తనిఖీ చేశారు. స్టోర్స్ లోని సరుకులను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... రెసిడెన్షియల్ పాఠశాల,హాస్టల్ పరిసరాలు, ప్రాంగణాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అధికారులకు సూచించారు. విద్యార్థులకు తాజా సరుకులు, కూరగాయలతో భోజనం అందించాలని, నిల్వ చేసిన భోజనం పదార్థాలు విద్యార్థులకు ఇవ్వవద్దని కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.వాతావరణంలో వస్తున్న మార్పులను గమనిస్తూ పిల్లల ఆరోగ్యం పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలని, జలుబు, దగ్గు,జ్వరం లక్షణాలు కనిపిస్తే వెంటనే అవసరమైన చికిత్స అందజేయాలని, జింకల తండా వద్ద నూతనంగా నిర్మించే ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ లో శాశ్వత సౌకర్యాలు కల్పిస్తున్నామని,ప్రస్తుతం అత్యవసర వసతులు కల్పించేందుకు ప్రతిపాదనలు ఇవ్వాలని, పిల్లలకు వాటర్ హీటర్ ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.కలెక్టర్ తనిఖీ సందర్భంగా జూనియర్ లెక్చరర్లు జావేద్ పాషా,ఇందిర, మహేష్, సిబ్బంది హసన్,పర్వేజ్ పాష, తదితరులు వున్నారు.

# మినీ స్టేడియం,గ్రంథాలయాలు ఏర్పాటు చేయాలి

**-డివైఎఫ్ఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి షేక్.బషీరుద్దీన్**
**-మండలంలో వరంగల్ ఎక్స్ రోడ్ బైపాస్ నుంచి,కరుణగిరి వరకు డివైడర్లు సెంటర్ లైటింగ్ ఏర్పాటు చేయాలి**
**-పొన్నం మురళి**




**పాలేరు ఆర్సీ,22 నవంబర్,.(తరంగాలు):** ఖమ్మం రూరల్ మండల కేంద్రంలో మినీ స్టేడియం, గ్రంధాలయాలు ఏర్పాటు చేయాలని భారత ప్రజాతంత్ర యువజన సమైక్య (డివైఎఫ్ఐ ) ఖమ్మం జిల్లా కార్యదర్శి షేక్ బషీరుద్దీన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.స్థానిక తమ్మినేని సుబ్బయ్య భవనంలో సంఘం మండల అధ్యక్షుడు జక్కంపూడి కృష్ణ అధ్యక్షతన జరిగిన మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన షేక్ బషీరుద్దీన్ మాట్లాడుతూ ఖమ్మం రూరల్ మండలం జిల్లాలో పెద్ద మండలంగా ఉందని,మండల జనాభా లక్షల పైగా ఉందని,ఇలాంటి మండలంలో ఇప్పటివరకు మినీ స్టేడియం లేకపోవటం దురదృష్టకరమని ఆయన అన్నారు.ఈ మండలం నుంచి అనేకమంది విద్యార్థులు పోటీ పరీక్షలు హాజరవుతున్నారని అని వారు చదువుకోడానికి సరైన స్థలాలు లేవని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే ఖమ్మం మండల కేంద్రంలో గ్రంథాలయం ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. మండలానికి వచ్చిన గ్రంథాలయం ఖమ్మంలో ఏర్పాటు చేశారని, అందుకే మండల కేంద్రంలో గ్రంధాలయాన్ని ఏర్పాటు చేయాలని ఆయన ఈ సందర్భంగా అన్నారు. మినీ స్టేడియం, గ్రంథాలయం ఏర్పాటుకే సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో పోరాటలు చేయాలని ఆయన ఈ సందర్భంగా నాయకులకు, కార్యకర్తలకు,పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా సంఘం మండల కార్యదర్శి పొన్నం మురళి మాట్లాడుతూ మండలంలోని వరంగల్ ఎక్స్ రోడ్ బైపాస్ నుంచి కరుణగిరి వరకు యాక్సిడెంట్లు ఎక్కువ అవుతున్నాయని వీటిని అరికట్టడం కోసం సెంటర్ డివైడర్లు, లైటింగ్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో మండల అధ్యక్ష కార్యదర్శులు జక్కంపూడి కృష్ణా,పొన్నం మురళితో పాటుగా మండల నాయకులు వట్టి కోట నరేష్, తోట నరేష్ రెడ్డి,అనీష్, ప్రవీణ్, రామారావు, భాస్కరరావు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.


# బిజినెస్

# రెండు వారాల గరిష్టానికి బంగారం.. రూ.80 వేల మార్క్ దాటేసిన పుత్తడి..



దేశీయ బులియన్ మార్కెట్లలో మళ్లీ బంగారం ధరలు ధగధగ మెరుస్తున్నాయి. శుక్రవారం దేశ రాజధాని ఢిల్లీలో తులం బంగారం (24 క్యారట్స్) ధర రూ.1,100 పెరిగింది. వరుసగా రెండో రోజు ధర పెరగడంతో బంగారం తులం ధర రూ.80 వేల మార్క్ దాటేసింది. జ్యువెల్లరీ సంస్థలు, రిటైల్ కొనుగోలుదారుల నుంచి కొనుగోళ్లకు మద్దతు లభించడంతో శుక్రవారం తులం బంగారం (24 క్యారట్స్) ధర రూ.80,400 పలికింది. పెండ్లిండ్ల సీజన్ కావడంతో బంగారానికి గిరాకీ పెరిగిందని ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ తెలిపింది. గురువారం తులం బంగారం ధర రూ.79,300 పలికింది. మరోవైపు శుక్రవారం కిలో వెండి ధర రూ.300 వృద్ధితో రూ.93,300లకు చేరుకున్నది. 99.5 శాతం స్వచ్ఛత గల బంగారం తులం ధర రూ.1,100 పెరిగి రూ.80 వేలు పలికింది. గురువారం 99.5 శాతం స్వచ్ఛత బంగారం ధర రూ.78,900 వద్ద స్థిర పడింది.మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (ఎంసీఎక్స్)లో తులం బంగారం డిసెంబర్ డెలివరీ ధర రూ.906 వృద్ధి చెంది రూ.77,599 పలికింది. వెండి కాంట్రాక్ట్ డిసెంబర్ డెలివరీ ధర రూ.996 పెరిగి రూ.90,921లకు చేరింది. ఇంక అంతర్జాతీయ మార్కెట్లో కామెక్స్ గోల్డ్ ఫ్యూచర్స్ లో ఔన్స్ బంగారం ధర 36 డాలర్లు పెరిగి 2735.30 డాలర్లు పలికింది. ఇక ఔన్స్ వెండి సైతం 1.42 శాతం పుంజుకుని 31.83 డాలర్లకు చేరుకున్నది.

## 7 లక్షల కోట్లు పెరిగిన మదుపరుల సంపద



దేశీయ స్టాక్ మార్కెట్లు రివ్వున ఎగిశాయి. అదానీ దెబ్బకు గురువారం భారీగా నష్టపోయిన సూచీలు ఆ మరుసటి రోజు ఆకాశమే హద్దుగా దూసుకుపోయాయి. 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ తిరిగి 79 వేల మైలురాయిని అధిగమించింది. ఇంట్రాడేలో 2 వేల పాయింట్లకు పైగా లాభపడిన సెన్సెక్స్ చివరకు 1,961.32 పాయింట్లు లేదా 2.54 శాతం లాభపడి 79,117.11 వద్ద ముగిసింది.మరో సూచీ నిఫ్టీ 557.35 పాయింట్లు లేదా 2.39 శాతం లాభపడి 23,907.25 వద్ద స్థిరపడింది. సూచీలు కదంతొక్కడంతో మదుపరుల సంపద లక్షల కోట్ల మేర పెరిగింది. బీఎస్ఈలో లిట్కస్టైన సంస్థల మార్కెట్ విలువ రూ.7,32,144.04 కోట్లు పెరిగి రూ.4,32,71,052.05 కోట్లు(5.12 ట్రిలియన్ డాలర్లు)కు చేరుకున్నది. మహారాష్ట్ర, జార?ండ్ జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ పార్టీ విజయం సాధించే అవకాశాలున్నట్లు ఎగ్జిట్ పోల్స్ మదుపరుల్లో సెంటిమెంట్‌ను ప్రభావితం చేసిందని, కోలుకున్న అదానీ గ్రూపు షేర్లు అదానీ గ్రూపునకు చెందిన ఆరు కంపెనీల షేర్లు లాభ పడగా, నాలుగు సంస్థల షేర్లు నష్టపోయాయి. అంబుజా సిమెంట్ షేరు 3.50 శాతం లాభపడగా, ఏసీసీ షేరు 3.17 శాతం, అదానీ ఎంటర్‌ప్రైజెస్ 2.16 శాతం, అదానీ పోర్ట్స్ 2.05 శాతం, అదానీ టోటల్ గ్యాస్ 1.18 శాతం, ఎన్‌డీటీవీ షేరు లాభాల్లోకి వచ్చాయి. మరోవైపు అదానీ గ్రూపు సంస్థలు వివరణ ఇవ్వాలని స్టాక్ ఎక్స్ఛేంజ్‌లు సూచించాయి.

# ఉద్యోగులకు షాక్.. 500 మందిపై వేటుకు సిద్ధమైన ఓలా ఎలక్ట్రిక్..!



ప్రముఖ విద్యుత్ ద్విచక్ర వాహన తయారీ సంస్థ ఓలా ఎలక్ట్రిక్ తన ఉద్యోగులకు షాక్ ఇచ్చింది. పేలవమైన సేల్స్?, సర్వీసింగ్‌పై కస్టమర్ల నుంచి ఫిర్యాదులు వెల్లువెత్తుతున్న తరుణంలో కొలువుల కోతకు సిద్ధమైంది. సంస్థలో పనిచేస్తున్న దాదాపు 500 మందిపై వేటు వేయాలని ప్లాన్ చేస్తున్నట్లు తెలిసింది. లాభాల మార్జిన్, లాభదాయకతను మెరుగుపరచడం కోసం పునర్నిర్మాణంలో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. అంతేకాకుండా కార్యకలాపాల సామర్థ్యాన్ని కూడా పెంచేందుకు చర్యలు అవసరమని కంపెనీ భావిస్తున్నట్లు తెలిసింది. ఈ మేరకు సంబంధిత వర్గాలను ఊటంకిస్తూ మీడియాలో వరుస కథనాలు వస్తున్నాయి కాగా, ప్రస్తుతం ఓలా ఎలక్ట్రిక్ పలు వివాదాలతో సతమతమవుతోన్న విషయం తెలిసిందే. సంస్థ కార్యకలాపాలు, సేవలపై వాహనదారుల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయి. వినియోగదారుల హక్కులు ఉల్లంఘన, తప్పుదోవ పట్టించే ప్రకటనలు, అన్యాయమైన వాణిజ్య పద్ధతులు అనుసరిస్తున్నారన్న ఆరోపణలూ ఉన్నాయి. ఈ విషయంపై సెంట్రల్ కన్స్యూమర్ ప్రొటెక్షన్ అథారిటీ ఓలా ఎలక్ట్రిక్‌కు షోకాజ్ నోటీసులు కూడా జారీ చేసింది. అంతేకాదు సామాజిక మాధ్యమం ఎక్స్‌లో కమెడియన్ కునాల్ కమ్రా, భవీశ్ అగర్వాల్ మధ్య వివాదం కూడా నెలకొన్న విషయం తెలిసిందే. ఈ పరిణామాల నేపథ్యంలో సంస్థ లేఆఫ్స్ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

# వణికించిన బుమ్రా, సిరాజ్.. పెర్త్ టెస్టులో పట్టుబిగిస్తున్న టీమిండియా



బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో పెర్త్ వేదికగా తొలి టెస్టులో భారత జట్టు పట్టుబిగిస్తోంది. స్వల్ప స్కోర్‌కే ఆలౌట్ అయినప్పటికీ కెప్టెన్ జస్ప్రీత్ బుమ్రా (4/17) విజృంభణతో ఆస్ట్రేలియాను ఆలౌట్ ప్రమాదంలో పడేసింది. అనుకున్నట్టే పిచ్ పేస్ బౌలర్లకు అనుకూలించగా.. ఇరుజట్ల స్పీడ్‌స్టర్లు రెచ్చిపోయారు. ఇంకేముంది ఒక్కరోజే 17 వికెట్లు పడ్డాయి.ఆస్ట్రేలియా బ్యాటర్లు తడబడిన చోట తెలుగు కుర్రాడు నితీశ్ కుమార్ రెడ్డి(41), వికెట్ కీపర్ రిషభ్ పంత్(37)లు అద్భుత పోరాటం కనబరిచారు. అనంతరం కంగారూ టాపార్డర్‌ను బుమ్రా దెబ్బకొట్టాడు. అతడిని అనుసరిస్తూ మహ్మద్ సిరాజ్(2/17) కూడా విజృంభించడంతో ఆస్ట్రేలియా పీకల్లోతు కష్టాల్లో పడింది. ఆట ముగిసే సరికి ఆస్ట్రేలియా 7 వికెట్ల నష్టానికి 67 పరుగులు చేసింది.

పెర్త్ మైదానంలో పేసర్ల జోరు చూపించారు. ఆతిథ్య జట్టు బౌలర్లకు దీటుగా భారత పేసర్లు రాణించగా ఆస్ట్రేలియా ఎదురీదుతోంది. టాస్ గెలిచిన భారత కెప్టెన్ జస్ప్రీత్ బుమ్రా బ్యాటింగ్ తీసుకున్నాడు. రెండో ఓవర్లోనే మిచెల్ స్టార్క్(2/14) డేంజరస్ ఓపెనర్ యశస్వీ జైస్వాల్(0)ను డకౌట్ చేశాడు. ఆ కాసేపటికే దేవ్‌దత్ పడిక్కల్()ను సున్నాకే ఔట్ చేసి భారత్‌ను కష్టాల్లోకి నెట్టాడు. కంగారూ పేసర్లు చెలరేగుతున్నా కేఎల్ రాహుల్ (26) నింపాదిగా ఆడాడు. క్రీజులో కుదురుకున్నట్టే కనిపించిన విరాట్ కోహ్లీ(5)ని హేజిల్‌వుడ్ బౌన్స్‌తో ఓబల్తా కొట్టించాడు. అంతే.. నాలుగు వికెట్లు పడ్డాయి. ఆ దశలో తెలుగు కుర్రాడు నితీశ్ కుమార్ రెడ్డి(41) రిషభ్ పంత్(37) చెక్కుచెదరని ఏకాగ్రతతో ఆడారు. దాంతో, భారత జట్టు 150 పరుగులు చేయగలిగింది.

### ఆదిలోనే షాక్

అనంతరం ఇన్నింగ్స్ మొదలెట్టిన ఆసీస్‌కు బుమ్రా ఆదిలోనే షాకిచ్చాడు. ఓపెనర్లు ఉస్మాన్ ఖవాజా(8), నాథన్ మెక్‌స్వీనే(10)లను ఔట్ చేసి భారత్‌కు బ్రేకిచ్చాడు. మార్నస్ లబూషేన్(2)ను ఔట్ చేసిన సిరాజ్ కంగారూలను మరింత కష్టాల్లో పడేశాడు. వికెట్ కీపర్ అలెక్స్ క్యారీ(19 నాటౌట్) ఒంటరిపోరాటం చేయగా ఆస్ట్రేలియా తొలి రోజు ఆట ముగిసే సరికి 7 వికెట్ల నష్టానికి 67 పరుగులు చేసింది. తొలి ఇన్నింగ్స్‌లో కమిన్స్ సేన ఇంకా 83 పరుగులు వెనకబడే ఉంది.

# స్పోర్ట్స్

## అరంగేట్రంలోనే టాప్ స్కోరర్.. తెలుగోడి తెగువ చూపించాడుగా



ఆస్ట్రేలియా పర్యటనలో అరంగేట్రం ఏ క్రికెటర్‌కు అయినా మర్చిపోలేని అనుభవం. పేస్‌తో వణికించే కంగారూ బౌలింగ్ దళాన్ని ఎదుర్కొని రెండంకెల స్కోర్ చేసినా సంతృప్తి చెందాల్సిందే. అలాంటిది జట్టు పీకల్లోతు కష్టాల్లో ఉన్నప్పుడు క్రీజులో నిలబడడం.. ప్రపంచ స్థాయి పేస్ దళాన్ని కకావికలం చేస్తూ పరుగులు సాధించడమంటే మాటలు కాదు. కానీ, తెలుగు కుర్రాడు నితీశ్ కుమార్ రెడ్డి అరంగేట్రం టెస్టులో.. అది కూడా ఆసీస్ గడ్డపై ఖతర్నాక్ ఇన్నింగ్స్ ఆడి టీమిండియా టాప్ స్కోరర్‌గా నిలిచాడు. ఒకప్పుడు వీవీఎస్ లక్ష్మణ్ కంగారూ నేలపై కదం తొక్కితే.. ఇప్పుడు నేనున్నానంటూ నితీశ్ రెచ్చిపోయి ఆడాడు.కాన్పూర్ వేదికగా టీ20ల్లో అరంగేట్రం చేసిన తెలుగు కుర్రాడు నితీశ్‌కు పెర్త్ టెస్టులో అనూహ్యంగా చోటు దక్కింది. పేస్ ఆల్‌రౌండర్ అయిన అతడు తన రాకను ఘనంగా చాటుతూ 41 పరుగుల విలువైన ఇన్నింగ్స్ ఆడాడు. ఆసీస్ పేసర్ జోష్ హేజిల్‌వుడ్ ధాటికి స్టార్ ఆటగాళ్లు డగౌట్ చేరిన వేళ క్రీజులోకి వచ్చిన నితీశ్ పట్టుదలతో ఆకట్టుకున్నాడు. రిషభ్ పంత్‌తో కలిసి కీలక భాగస్వామ్యం నెలకొల్పాడు.జట్టు స్కోర్ 150 వచ్చేంత వరకూ కంగారూ పేసర్లను దీటుగా ఎదుర్కొన్న అతడు కమిన్స్ ఓవర్లో చివరి వికెట్‌గా ఔటయ్యాడు. నితీశ్ గనుక పోరాడకుంటే టీమిండియా అంతకంటే తక్కువకే ఆలౌటయ్యేది. స్క్వాడ్‌లోని పలువురిని కాదని తనకు అవకాశం ఇచ్చిన కోచ్, కెప్టెన్‌ల నమ్మకాన్ని నితీశ్ నిజం చేశాడు.

# ఐపీఎల్ పండుగకు తేదీలు ఖరారు

### రాబోయే మూడేండ్ల షెడ్యూల్ విడుదల



ఢిల్లీ: క్రికెట్ అభిమానులను గత 17 సీజన్లుగా అలరిస్తున్న క్యాష్ రిచ్ లీగ్ ఐపీఎల్‌లో రాబోయే మూడేండ్ల షెడ్యూల్‌ను బీసీసీఐ విడుదల చేసింది. సాధారణంగా ఐపీఎల్ సీజన్ ప్రారంభానికి కొద్ది రోజుల ముందు తేదీలను వెల్లడించే సంప్రదాయానికి చెక్ పెడుతూ.. వచ్చే మూడు సీజన్లకు సంబంధించిన తేదీలను ఫ్రాంచైజీలతో పంచుకుంది.వచ్చే ఏడాది ఐపీఎల్ మార్చి 14న మొదలై మే 25తో ముగియనుంది. 2026లో మార్చి 15 నుంచి మే 31తో జరుగబోయే ఈ మెగా లీగ్.. 2027లో మార్చి 14న ప్రారంభమై మే 30 దాకా సాగుతుందని పేర్కొంది. 2026, 2027 ఎడిషన్లలో లీగ్ మ్యాచ్‌ల సంఖ్య స్వల్పంగా పెరిగే అవకాశముంది. ఐపీఎల్‌లో గత కొంతకాలంగా విదేశీ ఆటగాళ్ల ఇతర ఒప్పందాలు ఈ లీగ్ షెడ్యూల్‌తో క్లాష్ అవుతున్నాయని ఫ్రాంచైజీలు ఆందోళన వ్యక్తం చేస్తున్న నేపథ్యంలో బీసీసీఐ.. రాబోయే మూడేండ్లకూ షెడ్యూల్‌ను ముందుగానే ప్రకటించింది.




# మహాదేవ్ శాస్త్రిగా మోహన్ బాబు..

### 'కన్నప్ప' నుంచి ఫస్ట్ లుక్ రిలీజ్

మంచు ఫ్యామిలీ నుంచి వస్తున్న మోస్ట్ ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్ కన్నప్ప . దాదాపు రూ.100 కోట్ల బడ్జెట్‌తో వస్తున్న ఈ సినిమాను కలెక్షన్ కింగ్ మంచు మోహన్ బాబు నిర్మిస్తుండగా.. మంచు విష్ణు కథానాయకుడిగా నటిస్తున్నాడు. హిస్టారికల్ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ చిత్రంలో ప్రభాస్‌తో పాటు బాలీవుడ్, కోలీవుడ్ అగ్ర తారలు నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ చిత్రానికి మహాభారతం సీరియల్ ఫేమ్ ముఖేష్‌కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే ఈ మూవీ నుంచి విష్ణుతో పాటు ప్రముఖుల ఫస్ట్ లుక్‌లను పంచుకున్న చిత్రబృందం తాజాగా మోహన్ బాబు ఫస్ట్‌లుక్‌ను విడుదల చేసింది. ఈ సినిమాలో మోహన్ బాబు మహదేవ్ శాస్త్రి అనే పవర్‌ఫుల్ రోల్‌లో కనిపించబోతున్నట్లు చిత్రబృందం తెలిపింది.




# పుష్ప-2 విడుదలతో పూనకం

### విశాఖలో భారీ కటౌట్ ఏర్పాటులో అభిమానులు

టాలీవుడ్ స్టార్ యాక్టర్ అల్లు అర్జున్ నటిస్తోన్న పాన్ ఇండియా సినిమా పుష్ప 2 ది రూల్ సుకుమార్ దర్శకత్వం వహిస్తుండగా.. ఈయేడాది డిసెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. విడుదల తేదీ దగ్గర పడుతున్న నేపథ్యంలో ఏదో ఒక అప్‌డేట్‌తో నెట్టింట టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తోంది. తాజాగా ఆంధ్రప్రదేశ్‌లో అరుదైన రికార్డును ఖాతాలో వేసుకోబోతుందన్న వార్త ఒకటి ఇండస్ట్రీ సర్కిల్‌లో హాట్ టాపిక్‌గా మారింది. ఇంతకీ విషయమేంటంటే.. బన్నీ అభిమానులు వైజాగ్‌లోని సంగం శరత్ థియేటర్‌లో అల్లు అర్జున్ భారీ కటౌట్‌ను రెడీ చేస్తున్నారు. తాజా సమాచారం ప్రకారం పెద్ద ఎత్తున కటౌట్‌ను నిర్మిస్తున్నారు. ఇది ఆంధ్రప్రదేశ్ చరిత్రలో అతిపెద్దది కావడం విశేషం. భారీ కటౌట్‌తో సరికొత్త రికార్డును ఖాతాలో వేసుకుంటుండగా.. ఆ కటౌట్‌ను చూసేందుకు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు అభిమానులు. సీక్వెల్‌లో కన్నడ భామ రష్మిక మందన్నా మరోసారి శ్రీవల్లిగా సందడి చేయనుంది. ఈ చిత్రంలో ఫహద్ ఫాసిల్, జగదీష్ ప్రతాప్ బండారి, జగపతిబాబు, ప్రకాశ్ రాజ్, సునీల్, అనసూయ భరద్వాజ్, రావు రమేశ్, ధనంజయ, షణ్ముఖ్, అజయ్, శ్రీతేజ్ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ తెరకెక్కిస్తోన్న ఈ మూవీకి రాక్‌స్టార్ దేవీ శ్రీ ప్రసాద్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.



# మత్తెక్కించే ఫోజులతో తమన్నా..

హీరోయిన్ తమన్నా గురించి ప్రత్యేకంగా పరిచయం అవసరం లేదు. ఇండస్ట్రీలోకి అడుగుపెట్టి సుదీర్ఘ కాలం అవుతున్నా ఇప్పటికీ వరుస సినిమాలతో బిజీగా ఉంది. ఇటు తెలుగులో సినిమాలు చేయకపోయినా హిందీలో మాత్రం ఆఫర్స్ అందుకుంటుంది సోషల్ మీడియాల తమన్నా చాలా యాక్టివ్. నిత్యం ఏదోక పోస్ట్ చేస్తూ అభిమానులను అలరిస్తుంటుంది. తాజాగా ఈ అమ్మడు షేర్ చేసిన ఫోటోస్ వైరలవుతున్నాయి. గోల్డెన్ డ్రెస్సులో క్లీవేజ్ షో చేస్తూ మెరిసింది నేను గోల్డెన్ గర్ల్ అంటూ తనకు తాను ట్యాగ్ ఇచ్చుకుంది. తాజాగా ఈ బ్యూటీ షేర్ చేసిన ఫోటోస్ అందరిని ఆకట్టుకుంటున్నాయి. ఇండస్ట్రీలోకి వచ్చి చాలా సంవత్సరాలు అవుతున్నప్పటికీ ఈ బ్యూటీ క్రేజ్ మాత్రం తగ్గట్లేదు. ప్రస్తుతం తమన్నా స్టార్ హీరోలకు బెస్ట్ ఆప్షన్ గా మారింది. సినిమాల్లో మెయిన్ రోల్స్.. స్పెషల్ సాంగ్స్ చేస్తూ అలరిస్తుంది. ప్రస్తుతం చేతినిండా సినిమాలతో బిజీగా దూసుకుపోతుంది. మూడు పదుల వయసులోనూ యంగ్ హీరోయిన్లకు గట్టిపోటీనిస్తూ ఇప్పటికీ మెయిన్ రోల్స్ పోషిస్తుంది. తెలుగు, తమిళం, హిందీ భాషలలో బ్యాక్ టూ బ్యాక్ చిత్రాల్లో నటిస్తుంది తమన్నా.





# రాంచరణ్ రంగస్థలం కాంబో రిపీట్..

### ఆర్‌సీ16 టీంలోకి జగపతిబాబు

రాంచరణ్ -సుకుమార్ కాంబినేషన్‌లో వచ్చిన చిత్రం రంగస్థలం. మైత్రీ మూవీ మేకర్స్ తెరకెక్కించిన ఈ సినిమాలో జగపతిబాబు విలన్‌గా నటించగా.. బ్లాక్ బస్టర్ హిట్‌గా నిలిచింది. ఈ చిత్రానికి బుచ్చి బాబు సాన అసిస్టెంట్ డైరెక్టర్‌గా పనిచేశాడని తెలిసిందే. తాజాగా మరోసారి ఈ క్రేజీ కాంబో రెడీ అవుతోంది.బుచ్చి బాబు సాన దర్శకత్వంలో రాంచరణ్ నటిస్తున్న ఆర్‌సీ 16 మూవీలో జగపతిబాబు కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఈ విషయాన్ని మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. ఇంతకీ జగ్గూభాయ్ ఈ చిత్రంలో ఎలాంటి పాత్రలో కనిపించబోతున్నాడన్నది సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ ప్రాజెక్టులో బాలీవుడ్ భామ జాన్వీకపూర్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఇది చాలా ముఖ్యమైన రోజు. ఎంతో కాలంగా నిరీక్షిస్తున్న క్షణం. మైసూరులోని ఛాముండేశ్వరి మాత ఆశీస్సులతో మొదలు.. మీ దీవెనలు కావాలి.. అంటూ బుచ్చి బాబు షేర్ చేసిన ఆర్‌సీ 16 షూటింగ్ అప్‌డేట్ స్టిల్ నెట్టింట వైరల్ అవుతోంది.

# రష్మికతో ప్రేమలో పడ్డ విజయ్

### అసులు విషయం చెప్పకనే చెప్పేసిన రౌడీబాయ్

రౌడీ బాయ్ 'విజయ్ దేవరకొండ' ఎట్టకేలకు రష్మికతో తన బంధాన్ని బయట పెట్టాడు. ఇటీవల రిలీజైన 'సాహిబా' సాంగ్ ప్రమోషన్స్ లో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్టార్ కంపోజర్ జస్లీన్ రాయల్ తో పాటు హీరోయిన్ రాధికా మదన్ పాల్గొని విజయ్ లవ్ లైఫ్ సీక్రెట్స్ ని బయటపెట్టారు. దీంతో ఎట్టకేలకు రష్మిక, విజయ్ సంబంధం ఏంటో తెలిసిపోయింది అంటున్నారు ఫ్యాన్స్. ఇంతకీ విజయ్ ఏమన్నారంటే.. వాలీవుడ్ సెన్సేషనల్ మ్యూజిక్ కంపోజర్ జస్లీన్ రాయల్ 'హీరియే హీరియే' సాంగ్ సక్సెస్ తర్వాత విజయ్ దేవరకొండ, రాధికా మదన్ కాంబినేషన్ లో 'సాహిబా' సాంగ్ రూపొందిచిన విషయం తెలిసిందే. ఈ సాంగ్ మంచి వ్యూస్ సంపాందించుకొని యూట్యూబ్ లో దూసుకుపోతున్న నేపథ్యంలో టీమ్ చిట్ చాట్ నిర్వహించారు. ఈ నేపథ్యంలోనే టీమ్ విజయ్ ని లవ్ రిలేషన్షిప్ గురించి అడిగారు. విజయ్ ఆ ప్రశ్నలకి ఆసక్తికరమైన సమాధానాలు చెప్పారు. ఆయన మాట్లాడుతూ.. 'నేను నా కో స్టార్ ఒకరితో డేటింగ్ లో ఉన్నాను. నా వయసు 35, నేను ఒంటరిగా ఉంటానని మీరు ఎలా భావించారు. రొమాంటిక్ రిలేషన్షిప్ లోకి వెళ్లేముందే నేను ఆ వ్యక్తులతో క్లోజ్ గా ఫ్రెండ్షిప్ చేస్తాను. నేను ప్రత్యేకించి డేట్‌లకు వెళ్ళాను, ఎవరితోనైతే చాలా కాలం నుండి ఫ్రెండ్షిప్ ఉంటాదో వాళ్ళతోనే బయటకెళ్తాను. నాకు షరతులు లేని ప్రేమ కావాలి. నాకు ప్రేమించడం తెలుసు, ప్రేమను తీసుకోవడం తెలుసు' అన్నారు. అయితే ఇప్పటికే రశ్మికకి, విజయ్ కి మధ్యలో మంచి స్నేహం ఉంది. దీపావళి కూడా కలిసి సెలబ్రేట్ చేసుకున్నారు. దీంతో విజయ్, రష్మికతో రిలేషన్షిప్ లో ఉన్నట్లు ఫిక్స్ చేసేస్తున్నారు నెటిజన్లు.

Printed,Published by,Owened by GADDAM NAGARAJU & Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad RNI. NO TELTEL/2022/83463 & Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com